జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989894528

కృష్ణ | గురువారం 19 ఫిబ్రవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 28 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

## భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్

**దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన**

**ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు**

**గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి**

**అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్**

భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు.



# 27 ప్రాజెక్టులు.. రూ.29,021 కోట్ల పెట్టుబడులు



**ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో 22,407 ఉద్యోగాల కల్పన**

**'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రాతిపదిక కావాలన్న సీఎం**

**ప్రాజెక్టుల పురోగతిపై ఇకపై ప్రతినెలా సమీక్షించనున్న ముఖ్యమంత్రి**

**విశాఖలో దేశంలోనే అత్యుత్తమంగా 'భారత్ మండపం' నిర్మాణం**

**15వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం**



**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, ఆమోదం పొందిన ప్రతీ ప్రాజెక్టు వేగంగా కార్యరూపం దాల్చాలని ఆయన అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన 15వ రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు (ఎస్ఐపీబీ) సమావేశంలో

మిగతా 2 లో

## విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

**ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి**

**ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం**

**వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు**

**ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు**

2

# శాసనసభలో 7 కీలక బిల్లులకు ఆమోదం

## ఖాళీస్థలం పన్ను 50 శాతం మినహాయింపు



**భవన నిర్మాణ సమయం నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ పొందే వరకు వెసులుబాటు**

**మునిసిపల్ చట్ట సవరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం**

**ఇది నిర్మాణ రంగానికి ఊతం : మంత్రి నారాయణ**

**కొత్త ఓటరు నమోదుకు ఏడాదిలో నాలుగుసార్లు అవకాశం**

**18 ఏళ్లు నిండిన యూత్కు చాన్స్**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తరపున బిల్లు ప్రవేశపెట్టిన మంత్రి దుర్గేష్**

**అమరావతి :** రాష్ట్రంలో అనూహ్యంగా పెరుగుతున్న భవన నిర్మాణ వ్యయ భారం తగ్గేలా ప్రజలకు మేలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే భవన, లేఔట్ల ప్లాన్ల అనుమతులను సులభతరం చేయటంతోపాటు నిర్మాణాలవారీగా పలు మినహాయిపులు ప్రకటించటంతో పాటు గత ఏడాది ఆగస్టు వరకు ఉన్న అక్రమ లేఔట్లు, భవన నిర్మాణాల రెగ్యులరైజేషన్ ను పునరుద్ధరిస్తూ కీలక నిర్ణయాలనేకం తీసుకుంది. తాజాగా భవన నిర్మాణ

మిగతా 2 లో



# జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబు



**ఆ ఒక్కటి తప్ప... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను: అంబటి రాంబాబు**

అమరావతి : రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలు జీవితం తనలో మరింత పట్టుదలను నింపిందని, దాన్ని తాను శిక్షగా కాకుండా ఒక శిక్షణగా భావించానని అన్నారు. అయితే, ఈ సమయంలో తాను ఎదుర్కొన్న ఏకైక ఇబ్బంది బాత్రూంలో జారిపడటమేనని, అది మినహా జైలు జీవితాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు

మిగతా 2 లో

# స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే ప్రభుత్వ ప్రాధాన్యత

మొదటి పేజీ తరువాయి

రూ.29,021 కోట్ల విలువైన 27 ప్రాజెక్టులకు ఆమోదముద్ర వేశారు. ఈ భారీ పెట్టుబడుల ద్వారా రాష్ట్రంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,407 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి.

ఈ కీలక సమావేశానికి మంత్రులు నారా లోకేశ్, అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, పి.నారాయణ, కె.అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, బీసీ జనార్ధన్ రెడ్డి, కందుల దుర్గేశ్, వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఐటీ, విద్యుత్, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్, మౌలిక వసతులు, పరిశ్రమల రంగాల్లో ఈ కొత్త ప్రాజెక్టులు కొలువుదీ-రనున్నాయి.



## ప్రాజెక్టుల పురోగతిపై ప్రతినెలా సమీక్ష

ప్రభుత్వం ఆమోదం తెలిపిన తర్వాత కూడా ప్రాజెక్టులు క్షేత్రస్థాయిలో ముందుకు సాగకపోవడంపై సీఎం అసహనం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతీ నెలా ప్రాజెక్టుల పురోగతిపై తాను స్వయంగా సమీక్ష నిర్వహిస్తానని చంద్రబాబు స్పష్టం చేశారు. ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల యాజమాన్యాలతో అధికారులు నిరంతరం టచ్‌లో ఉంటూ, వారికి కావాల్సిన సహకారం అందించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి మెగా ప్రాజెక్టుల ఏర్పాటుకు ఎలాంటి ఆటంకాలు ఉండకూడదని తేల్చిచెప్పారు. భూ కేటాయింపులు పొంది కూడా నిర్ణీత సమయంలో పనులు ప్రారంభించని సంస్థలతో చర్చలు జరపాలని, వారు ముందుకు రాకపోతే భూములను వెనక్కి తీసుకోవడానికి కూడా వెనుకాడవద్దని ముఖ్యమంత్రి గట్టిగా హెచ్చరించారు. దీనిపై మంత్రుల కమిటీ దృష్టి సారించి అవసరమైతే అనుమతులు రద్దు చేయాలని సూచించారు. రాష్ట్రంలో మరిన్ని సెమీ కండక్టర్ ప్రాజెక్టులను ఆకర్షించేందుకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అలాగే సొంత భూముల్లో పరిశ్రమలు ఏర్పాటు చేసేవారికి అదనపు ప్రయోజనాలు అందించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకునేలా ఎన్నారైలను పెద్దఎత్తున ఆహ్వానించాలని కూడా ఆయన నిర్దేశించారు.

## పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్‌పై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర పర్యాటక రంగాన్ని విశాఖ, అమరావతి, తిరుపతి రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. సూర్యలంక, పోలవరం, పులికాట్, గండికోట, శ్రీశైలం, మదనపల్లి, హార్సిలీ హిల్స్ వంటి ప్రాంతాల్లో క్లస్టర్లు ఏర్పాటు చేసి పర్యాటకులను ఆకట్టుకునేలా షాపింగ్ మాల్స్, హోటళ్లు నిర్మించాలని అన్నారు. విశాఖలో నిర్మించ తలపెట్టిన 'భారత్ మండపం' దేశంలోనే అత్యుత్తమ కన్వెన్షన్ సెంటర్‌గా, ఒక ఐకానిక్‌గా నిలిచిపోవాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో 50 వేల హోటల్ రూములు లక్ష్యంగా పెట్టుకోవాలని, హెల్త్ టూరిజం, స్పోర్ట్స్ సిటీ, క్రియేటివ్ సిటీ వంటివి నెలకొల్పాలని అన్నారు. తిరుపతిని ఒక 'మ్యారేజ్ డెస్టినేషన్'గా తీర్చిదిద్దాలని, ఫుడ్ ప్రాసెసింగ్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలని సూచించారు. ఆక్వా రంగంలో విలువ జోడింపు ద్వారా అమెరికాకు ఎగుమతులు పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.

యువతకు లభించిన ఉద్యోగాల వివరాలను 'నైపుణ్యం పోర్టల్'లో నమోదు చేసి, ఇంకా ఎన్ని ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయో రియల్ టైమ్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. త్వరలోనే కొత్త వేర్ హౌసింగ్ పాలసీని తీసుకురావాలని, ప్రధాన నగరాల్లో ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల సంఖ్యను పెంచాలని కూడా సీఎం సూచించారు. ఇప్పటివరకు జరిగిన 15 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా రాష్ట్రానికి మొత్తం రూ.9,03,726 కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించగా, వాటి ద్వారా 8,58,082 ఉద్యోగాలు వస్తాయని అధికారులు తెలిపారు.

## 15వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదం పొందిన ప్రాజెక్టుల వివరాలు:

- 1.యశస్వ పవర్ ఎల్ఎల్‌పీ: శ్రీ సత్యసాయి జిల్లాలో సోలార్ విద్యుత్ పార్క్, రూ.1,200 కోట్ల పెట్టుబడి, 690 మందికి ఉద్యోగాలు.
- 2.క్రోమా ఆటార్ ఇంటర్నేషనల్: పల్నాడు జిల్లాలో కంప్రెస్డ్ బయోగ్యాస్, రూ.2,000 కోట్ల పెట్టుబడి, 5,000 మందికి ఉద్యోగాలు.
- 3.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ ట్వల్వ్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.
- 4.క్లీన్ రెన్యూవబుల్ ఎనర్జీ హైబ్రీడ్ థర్టీన్ ప్రైవేట్ లిమిటెడ్: అనంతపురం జిల్లాలో పవర్ ప్రాజెక్టు, రూ.1,391 కోట్ల పెట్టుబడి, 200 మందికి ఉద్యోగాలు.
- 5.రెన్యూ ఫోటో వోల్టాయిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ హైబ్రీడ్ ప్రాజెక్టు, రూ.1,461 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉద్యోగాలు.
- 6.ఎన్టీపీసీ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సోలార్ పవర్ ప్రాజెక్టు, రూ.4,500 కోట్ల పెట్టుబడి, 3,100 మందికి ఉద్యోగాలు.
- 7.అడ్వాన్స్ సిస్టమ్స్ ప్యాకేజ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్: విశాఖలో సెమీకండక్టర్ ప్రాజెక్టు, రూ.2,387.81 కోట్ల పెట్టుబడి, 1,000 మందికి ఉద్యోగాలు.
- 8.కంపాస్ ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్: తూర్పు గోదావరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.101.28 కోట్ల పెట్టుబడి, 150 మందికి ఉద్యోగాలు.
- 9.ఆకేసియా హోటల్స్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్: గుంటూరు జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.330 కోట్ల పెట్టుబడి, 372 మందికి ఉద్యోగాలు.
- 10. వీరాంజనేయ హాస్పిటాలిటీ: విశాఖ రుషికొండలో పర్యాటక ప్రాజెక్టు, రూ.89.32 కోట్ల పెట్టుబడి, 150 ఉద్యోగాలు.
- 11. అక్షయ హోటల్స్ అండ్ రిసార్ట్స్: బాపట్ల జిల్లాలో టూరిజం ప్రాజెక్టు, రూ.54.02 కోట్ల పెట్టుబడి, 80 మందికి ఉద్యోగాలు.
- 12. ఎకో ఐఎస్ఎల్ఈ రిసార్ట్స్: అల్లూరి జిల్లాలో పర్యాటక ప్రాజెక్టు, రూ.262.87 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు.
- 13. సైబర్ సిటీ బిల్డర్స్ & డెవలపర్స్, దివ్యశ్రీ హోల్డింగ్స్ కన్సార్షియం: తిరుపతిలో పర్యాటక ప్రాజెక్టు, రూ.1,226.32 కోట్ల పెట్టుబడి, 1,500 మందికి ఉద్యోగాలు.
- 14. కేపీసీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్: విశాఖలో టూరిజం ప్రాజెక్టు, రూ.280.51 కోట్ల పెట్టుబడి, 310 మందికి ఉద్యోగాలు.
- 15. రుషికొండ బీచ్ రిసార్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్: విశాఖలో పర్యాటక ప్రాజెక్టు, రూ.424.20 కోట్ల పెట్టుబడి, 450 మందికి ఉద్యోగాలు.
- 16. ఎస్వీఎస్ కనస్ట్రక్షన్స్: పర్యాటక ప్రాజెక్టు, రూ.104 కోట్ల పెట్టుబడి, 300 మందికి ఉద్యోగాలు.
- 17. రాధికా వెజిటబుల్ ఆయిల్స్ లిమిటెడ్: విజయనగరం జిల్లాలో పామాయిల్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.240 కోట్ల పెట్టుబడి, 304 మందికి ఉద్యోగాలు.
- 18. హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్: తిరుపతి జిల్లా చంద్రగిరిలో మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.209.68 కోట్ల పెట్టుబడి, 35 మందికి ఉద్యోగాలు.
- 19. ఏసీఈ ఇంటర్నేషనల్ లిమిటెడ్: చిత్తూరు జిల్లాలో డైరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ.786.15 కోట్లు, 1,000 మందికి ఉద్యోగాలు.
- 20. వారీ ఎనర్జీ స్టోరేజ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్: అనకాపల్లి జిల్లాలో లిథియం అయాన్ సెల్స్ గిగా ఫ్యాక్టరీ, రూ.8,175 కోట్ల పెట్టుబడి, 3,000 మందికి ఉద్యోగాలు.
- 21. సిగాచీ ఇండస్ట్రీస్ లిమిటెడ్: కర్నూలు జిల్లాలో సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్, రూ.314.66 కోట్లు, 780 మందికి ఉద్యోగాలు.
- 22. నాన్ గ్రీన్ మెట్ ప్రైవేట్ లిమిటెడ్: నాయుడుపేటలో లిథియం అయాన్ బ్యాటరీ ప్రాసెసింగ్ యూనిట్, రూ.1,366 కోట్లు, 340 మందికి ఉద్యోగాలు.
- 23. బాలాజీ యాక్షన్ బిల్డ్ వెల్: అనకాపల్లి జిల్లాలో ఎండీఎఫ్ బోర్డు తయారీ యూనిట్, రూ.58.19 కోట్లు.
- 24. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: ఎన్టీఆర్ జిల్లాలో పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.37 కోట్ల పెట్టుబడి, 74 మందికి ఉద్యోగాలు.
- 25. సిరి బయోనిక్స్ ప్రైవేట్ లిమిటెడ్: శ్రీ సత్యసాయి జిల్లాలో పౌల్ట్రీ, ష్రింప్, ఫిష్ ప్రాసెసింగ్ యూనిట్, రూ.22 కోట్ల పెట్టుబడి, 37 మందికి ఉద్యోగాలు.
- 26. ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ లిమిటెడ్: నెల్లూరు జిల్లాలో డిఫెన్స్ ఎక్స్‌ప్లోజివ్స్ తయారీ యూనిట్, రూ.500 కోట్ల పెట్టుబడి, 2,050 మందికి ఉద్యోగాలు.
- 27. స్కై స్టోరేజ్ లిమిటెడ్: విశాఖ జిల్లాలో వేర్ హౌసింగ్, లాజిస్టిక్స్ యూనిట్, రూ.106 కోట్ల పెట్టుబడి, 285 మందికి ఉద్యోగాలు.

# విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ

### ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించిన రాష్ట్రపతి

### ముర్ముతో పాటు పాల్గొన్న గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం

### వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు

### ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు

**విశాఖపట్నం :** దేశ తీర ప్రాంత ప్రయోజనాలు కాపాడటంలో నేవీది కీలకపాత్ర అని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తెలిపారు. సముద్ర వాణిజ్యంలో సైతం నేవీ సుస్థిరత తీసుకొచ్చిందని పేర్కొన్నారు. విశాఖపట్నం తీరం వేదికగా జరుగుతున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) బుధవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ముర్ముతోపాటు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొని.. ఐఎన్ఎస్ సుమేధపై ప్రయాణించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధనా నౌకలు 9 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నారు. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ కొనసాగుతోంది. ఆరు వరుసల్లో 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి.





ఈ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా వీక్షించారు. నేవీ సిబ్బంది నుంచి రాష్ట్రపతి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఐఎన్ఎస్ సుమేధ నౌకపై రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం, డిప్యూటీ సీఎం ప్రయాణించారు. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొన్నాయి.

# శాసనసభలో 7 కీలక బిల్లులకు ఆమోదం

మొదటి పేజీ తరువాయి

సమ యంలో ఖాళీ స్థలం పన్ను (వీఎల్టీ) 50 శాతం మినహా యింపునిస్తూ శాసనస[...] చట్ట సవరణ బిల్లుకు ఏకగ్రీవ ఆమోదం లభించింది. బుధవారం కీలక బిల్[...] సభముందుకొచ్చాయి. ఖాళీ స్థలాల పన్ను సగానికి తగ్గించే బిల్లుతోపాటు మునిసిపల్ చట్[...] లెప్రసీ (కుష్టు) పదాన్ని తొలగిస్తూ పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ స[...] రెండు బిల్లులు ప్రతిపాదించగా పలువురు సభ్యులు బలపరిచారు. స్వల్ప చర్చ అనంత[...] రెండు బిల్లులకు శాసనసభ ఆమోదం తెలిపింది. మున్సిపల్ శాఖలో ఈజ్ ఆఫ్ డూయి[...] బిజినెస్ న్ను ప్రోత్సహించేలా చట్ట సవరణ చేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. నరె[...] క్రెడాయ్ తో పాటు వివిధ సంఘాలు ఇచ్చిన వినతులను పరిగణనలోకి తీసుకొని బిల్డ[...] ప్రోత్సహించడం, భవన నిర్మాణ రంగంలో పారదర్శకత తీసుకొచ్చేలా మున్సిపల్ చట్[...] మార్పులు తీసుకొచ్చామన్నారు. భవన నిర్మాణ సమయంలో ఖాళీ స్థలం పన్ను విధించ[...] వల్ల బిల్డర్లు, డెవలపర్స్కు అదనపు ఆర్థిక భారం పడుతుందనే విషయాన్ని దృష్టిలో ఉంచు[...] వీఎల్టీ 50 శాతానికి తగ్గిస్తూ చట్ట సవరణ చేశామని వివరించారు. దీని ప్రకారం భ[...] నిర్మాణ అనుమతి పొందినప్పటి నుంచి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చే వరకు లేదా భ[...] పూర్తయిన తేదీ లేదా అట్టి అనుమతి చెల్లుబాటు ముగిసే వరకూ లేదా దానిని పొడిగిం[...] చెల్లుబాటు తేదీ ఏది ముందు అయితే అప్పటివరకూ ఖాళీ స్థలం పన్నులో 50 శాతం మాత్[...] సరిపోతుందన్నారు. దీంతో పాటు సుప్రీంకోర్టు గత ఏడాది మే 7వ తేదీన ఇచ్చిన ఆదే[...] ప్రకారం కుష్టు వ్యాధి బాధితుల్లో వివక్ష లేకుండా చూసేలా చట్టంలో సవరణ చేసినట్లు మ[...] నారాయణ చెప్పారు. లెప్రసి అంటువ్యాధి కాదని... అందుకే చట్టాల్లో ఉన్న ఆ పద[...] తొలగిస్తున్నట్లు మంత్రి చెప్పారు. అంటు వ్యాధుల విషయంలో ప్రభుత్వ అవసరాన్ని [...] ఎప్పుడైనా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. అక్రమ కట్టడాలకు ఈ మినహాయి[...] వర్తించదు.

## అసెంబ్లీలో ఏడు బిల్లులకు ఆమోదం

అమరావతి, ఆంధ్రప్రభ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ బుధవారం ఏడు ప్రభుత్వ బిల్లు[...] ఏకగ్రీవంగా ఆమోదించింది. మున్సిపల్ చట్టాల సవరణ బిల్లులు, విద్యుత్ సుంకాల సవ[...] బిల్లు, పంచాయితీ రాజ్ చట్ట సవరణ బిల్లు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్ట సవరణ బిల్లు, [...] ధార్మిక, హిందూ మత సంస్థల చట్టాలను సంబంధిత మంత్రులు అసెంబ్లీలో ప్రవేశపెట్ట[...] సభ్యులు ఆమోదించారు.

## ఇకపై ఆయుష్ ఆసుపత్రులపై రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణ

రాష్ట్రంలో ప్రస్తుతం అల్లోపతి వైద్యం అందిస్తున్న ఆసుపత్రులపైనే ప్రభుత్వ నియంత్ర[...] అవకాశముండగా ఇకపై ఆయుష్ క్లినిక్లు, ఆసుపత్రులు నియంత్రణ పరిధిలోకి తె[...] ప్రభుత్వం చేసిన చట్ట సవరణ బిల్లును అసెంబ్లీ ఆమోదించింది. ఇకపై ఆయుష్ సే[...] అందిస్తామంటూ పెద్ద ఎత్తున ఏర్పాటయ్యే నకిలీ క్లినిక్లు, ఆసుపత్రులకు అడ్డుకట్ట వేసేంద[...] అవకాశం ఉంటుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. తద్వారా వైద్య ప్రమాణ[...] పాటించేలా చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకు వీలుంటుం[...] ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్, 2002 చట్టానికి సవరణ[...] ప్రతిపాదిస్తూ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఆయుష్ ఆసుపత్రుల నిర్వహణలో క[...] తగు ప్రమాణాలు అనుసరించే లక్ష్యంతో ఈ చట్టం పరిధిలోకి ఆయుష్ ఆసుపత్రుల్ని చేర్చా[...] అవసరముందని మంత్రి సభకు తెలిపారు. ఆయుష్ సేవలకు సంబంధించిన 1956 చ[...] ప్రకారం అర్హులైనవారు మాత్రమే ఆయుష్ సేవల్ని అందించేందుకు రిజిస్ట్రే[...] చేసుకోవాలన్నారు. ఈ చట్ట సవరణ బిల్లును ఉభయ సభలూ ఆమోదించిన తర్వాత నిర్వ[...] నియంత్రణకు సంబంధించిన బోర్డులు, అప్పిలేట్ అధారిటీల్లో ఆయుష్ వైద్యులకు [...] ప్రాతినిధ్యం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. చట్ట సవరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత ఆయ[...] సేవల నిర్వహణ ప్రమాణాలు పెరుగుతాయని, పారదర్శకత వస్తుందని, నిర్ణీత అర్హత[...] సేవలందించే వారికి తగు రక్షణ లభిస్తుందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నా[...] బిల్లుపై ఎమ్మెల్యే డాక్టర్ థామస్ తన అభిప్రాయం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ నిర్ణయ[...] సమర్థించారు.కుష్ట పదం తొలగింపు రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ పరిధిలోని సంస్థ[...] శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో 'కుష్ఠ, కుష్ఠ రోగి' పదాలను తొలగిస్తూ చేప[...] హిందూ ధార్మిక, హిందూ రెలిజియస్ సంస్థలు, దేవదాయశాఖ సవరణ బిల్లులు-202[...] సభ చర్చ లేకుండానే ఆమోదించింది. ఈ పదాల తొలగింపును పేర్కొంటూ మంత్రి ఆ[...] రామనారాయణ రెడ్డి సభలో బిల్లులను ప్రవేశ పెట్టగా సభ్యులు ఆమోదం తెలిపారు.

## ఓటరు నమోదుపై...

పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటేసేందుకు ఏడాదికి నాలుగు సార్లు అర్హులైన ఓ[...] నమోదుకు కేంద్ర ప్రభుత్వం ఎన్నికల చట్టాన్ని సవరించింది. ఇదే విధానం పంచాయితీ[...] ఎన్నికలకు వర్తింప చేస్తూ పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ క[...] తరుపున పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అసెంబ్లీలో చట్టసవరణ బిల్లు-202[...] ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడారు. గతంలో 18 ఏళ్లు నిం[...] వారు ఓటు హక్కు నమోదుకు జనవరి 1న మాత్రమే అవకాశం ఉండేదని తెలిపారు. అం[...] కేంద్రం చేసిన చట్ట సవరణను దృష్టిలో ఉంచుకొని జనవరితో పాటు ఇకపై ఏప్రిల్ 1, జ[...] 1, అక్టోబర్ 1న కూడా ఓటరు నమోదుకు అవకాశం ఉంటుందన్నారు. 18 ఏళ్లు నిం[...] యువత సకాలంలో ఓటేసేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. [...] స్థానిక ఎన్నికల్లో పోటీకి అర్హులవ్వడమే కాక సమర్థవంతమైన పాలనలో యువ[...] భాగస్వామ్యం చేసినట్లు అవుతుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వం గత డిసెం[...] ఆర్డినెన్స్ జారీ చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ సభఆమోదం కోసం ప్రవేశ పెడ్తున్నట్లు తెలిప[...] బిల్లుపై ఎమ్మెల్యేలు లోకం నాగ మాధవి, నడుకుదిటి ఈశ్వరరావు. గోరంట్ల బుచ్చయ్య చౌ[...] తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

# బొత్సకు హెరిటేజ్ సంస్థ లీగల్ నోటీసులు

**అమరావతి :** వైసీపీ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణకు హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ లీగల్ నోటీసులు జారీ చేసింది. తమ సంస్థపై నిరాధారమైన, అసత్య ఆరోపణలు చేసి ప్రతిష్ఠకు భంగం కలిగించారని ఆరోపిస్తూ హెరిటేజ్ తరపున న్యాయవాది మల్లికార్జునరావు ఈ నోటీసులు పంపారు. బొత్స చేసిన వ్యాఖ్యలను బేషరతుగా వెనక్కి తీసుకుని, తక్షణమే క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో సివిల్, క్రిమినల్ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ నోటీసులో హెచ్చరించా[...] హెరిటేజ్ సంస్థపై బొత్స సత్యనారాయణ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నా[...] ఇది సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్రలో భాగమేనని నోటీసులో పేర్కొన్నారు. ముఖ్యం[...] తమ సంస్థకు ఎలాంటి సంబంధం లేని ఇందాపూర్ డెయిరీ పేరును ప్రస్తావిస్తూ, ఆ డెం[...] ద్వారా టీటీడీకి నెయ్యి సరఫరా చేశారని ఆరోపించడం పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశా[...] అంతేకాకుండా, హెరిటేజ్ సంస్థ 22 కంపెనీలతో సిండికేట్ ఏర్పాటు చేసిందంటూ చే[...] ఆరోపణల్లోనూ ఎలాంటి నిజం లేదని తేల్చిచెప్పారు. హెరిటేజ్ ఫుడ్స్ ఎన్నో ఏళ్ల[...] చట్టబద్ధంగా కార్యకలాపాలు నిర్వహిస్తోందని, ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తూ జాతీ[...] అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసలు, గుర్తింపు పొందిందని నోటీసులో వివరించారు. ప్రీమియం[...] బ్రాండ్‌గా ప్రజల్లో నమ్మకాన్ని చూరగొన్న తమ సంస్థపై ఇలాంటి నిరాధార వ్యాఖ్యలు చేయ[...] ద్వారా ప్రజల్లో ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆరోపించారు. భారతీ[...] న్యాయ సంహిత 356 ప్రకారం పరువు నష్టం కలిగించినందుకు సమాధానం చెప్పా[...] బొత్సను డిమాండ్ చేశారు. చేసిన ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పకపోతే న్యాయపర[...] చర్యలు తప్పవని హెరిటేజ్ సంస్థ స్పష్టం చేసింది.

# కుంటను తలపిస్తున్న దారి



**కోవెలకుంట్ల (దొర్నీపాడు) ప్రజా జ్యోతి పిబ్రవరి = 18.** దొర్నీపాడు మండలంలోని క్రిష్టిపాడు గ్రామంలో పారిశుధ్యం లోపించడంతో ప్రజలకు మురికి నీటి కష్టాలు తప్పడ ంలేదు అపరిశుభ్రత నివారనకు ప్రభ్వుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటు ప్రత్యేక నిధులు విడుదలను విడుదలచేసిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే అరోపనులు వినిపిస్తున్నాయి మండలంలోని క్రిష్టి పాడు గ్రామంలో చెన్నంమ్మగారి మెహన్ రెడ్డి వెంకటసుబ్బయ్య రహదారిలో పబ్లిక్ నీటి కొలాయి పగిలి నిరు రహదారివెంట ప్రవహించుట వలన దారి కుంటను తలపింస్తుంది అంతర్గత రహదారిలో సీసీరోడ్డు నిర్మించినంపటికి డ్రైనేజి సౌకర్యంలేక మురికి నీరు రోడ్డుపై ప్రవహిస్తోంది మురికినీరు నిల్వ ఉన్నప్రాతాల్లో దోమలు వ్యాప్తిచెంది ప్రజలు రోగాలబారిన పడుతుంన్నారనిఅవేదన చెందుతున్నారు తగిన అధికారులు శౌరవతీసుకొని ద్యమేజయిన పైపుకు మరమ్మతులు చెయవలసినదిగా ప్రజలు కోరుతున్నారు

## ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులు

**తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఈ గోవింద్ గౌడ్**

**బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఆత్మీయ సన్మానం**



**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులని, ఉపాధ్యాయులు ఎక్కడ విధులు నిర్వహించిన తమ సేవలతో విద్యార్థుల భవిష్యత్తును వెలిగిస్తారని తెదేపా మండల ప్రధాన కార్యదర్శి ఈ గోవింద్ గౌడ్ అన్నారు.మండల పరిధిలోని కోగిలతోట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు బుధవారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.కోగిలతోట గ్రామ పాఠశాలలో వారు అందించిన సేవలను స్మరించుకుంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో యువనాయకుడు లక్ష్మీనారాయణ గౌడ్ , టిడిపి మాజీ మండల కన్వీనర్ వీరన గౌడ్, టిడిపి మండల మైనారిటీ అధ్యక్షుడు ముల్లా మోయిన్,గ్రామ పెద్దలు,టిడిపి నాయకులు,కార్యకర్తలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## నూతన ప్రభుత్వ ఖాజీ కార్యాలయం ప్రారంభించిన కాటంరెడ్డి...



**అనంతసాగరం ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి:**మండల కేంద్రం అనంతసాగరంలో బుధవారం నూతన ప్రభుత్వ ఖాజీ కార్యాలయాన్ని అనంతసాగరం మండల విద్యాశాఖాధికారి కాటంరెడ్డి. ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వ ఖాజీ తన్వీర్ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉంటూ ముస్లిం సమాజానికి విధులు పట్ల నా వంతు సహాయ, సహకారాలు మరియు సమర్థవంతమైన సేవలు అందిస్తానని తెలిపారు.ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం. రామనారాయణ రెడ్డి, మెట్టుకురు.ధనుంజయ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు మెట్టుకూరు కృష్ణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ ఖాసిం భాష,మనోజ్ రెడ్డి,మష్కుర్ అలీషా ఖాదరి దర్గా పీఠాధిపతి సాని సాహెబ్, గ్రామ ముస్లిం మత పెద్దలు, గ్రామ మైనారిటీ ప్రజలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించాలి

**-ఎస్సై దిలీప్ కుమార్ గురజాల**

**విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే కిట్లు పంపిణీ**




**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – పదవ తరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు బాగా చదువుకొని 100% ఉత్తీర్ణత సాధించి పాఠశాల తో పాటు మండలానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తేవాలని ఎస్సై దిలీప్ కుమార్ గురజాల ఆకాంక్షించారు.బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించిన సరస్వతీ పూజలో ఎస్సై దిలీప్ కుమార్ మరియు పోలీసు సిబ్బంది పాల్గొని, విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ గురజాల మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా బాగా చదువుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్య ఉంటేనే సమాజంలో ఏ రంగంలో అయినా రాణించగలమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ తరపున పదవ తరగతి పరీక్షలు రాస్తున్న 315 మంది విద్యార్థిని విద్యార్థులకు పరీక్షల నందు ఉపయోగపడే ప్యాడ్,పెన్నులు,పెన్సిల్స్ తో కూడిన కిట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్,ఉపాధ్యాయులు, ఏఎస్సై నాగరాజు, పోలీస్ సిబ్బంది షేక్షవలి,సంజీవ రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు సంబరాలు..





**కోవెలకుంట్ల( బనగానపల్లె )ప్రజా జ్యోతి పిబ్రవరి =18** బనగానపల్లె మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని యాగంటి దేవస్థానం సమీపంలో దాదాపు పది సంవత్సరాల తర్వాత రైతు సంబరాల కార్యక్రమం లో భాగంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు జాతి వృషభరాజముల అంతరాష్ట్ర బల ప్రదర్శన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అవుకు మండలం టిడిపి అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి,బనగానపల్లె మార్కెట్ యార్డ్ చైర్మన్ కాత్రేడ్డి మల్లికార్జున రెడ్డి,టీడీపీ నాయకులు కాటసాని చంద్రశేఖర్ రెడ్డి లు పాల్గొని ఎద్దుల పోటీలను ప్రారంభించారు.ఎద్దుల పోటీలను వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి భారీ సంఖ్యలో జనాలు తరలివచ్చారు.ఈ పోటీలలో మొదటి బహుమతి ఉగ్రసేనారెడ్డి 70,000,రెండవ బహుమతి అన్నదాత మురళి 55,000,మూడవ బహుమతి ప్రముఖ పారిశ్రామికవేత్త దొనపాటి యాగంటి రెడ్డి 40,000,నాల్గవ బహుమతి పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి 30,000,ఐదవ బహుమతి కాపుల పల్లె సర్పంచ్ తులసి రెడ్డి 20,000, ఆరవ బహుమతి లక్ష్మిరెడ్డి 15,000, ఏడవ బహుమతి గోపాల్ రెడ్డి 10,000, ఎనిమిదవ బహుమతి యామసాని నాగిరెడ్డి 8000 రూపాయలు అందజేయనున్నారు .ఈ కార్యక్రమం లో రామిరెడ్డి గారి అమర్నాథ్ రెడ్డి,సంగు శంకశ్వర రెడ్డి,బత్తుల నారాయణ రెడ్డి,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ భూషన్న,పాతపాడు సర్పంచ్ మహేశ్వర రెడ్డి,ప్రసన్న కుమార్ రెడ్డి,సంగు శ్రీనివాస్ రెడ్డి,మెట్టుపల్లె సర్పంచ్ యడమకంటి తులసి రెడ్డి,లక్ష్మి కాంతు రెడ్డి,పాలకమండలి సభ్యులు రామశేఖర్,సంతోష్ కుమార్ రెడ్డి,బండి కుమార్ స్వామి రెడ్డి,బండి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర బడ్జెట్ లో మైనార్టీలకు వరాలు జల్లులు

**ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమాభివృద్ధికి కట్టుబడి ఉందనడానికి ఈ బడ్జెట్ నిదర్శనం**

**-కర్నూలు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్**

**సీఎం చంద్రబాబు నాయుడుకు ముస్లిం మైనారిటీల ప్రత్యేక కృతజ్ఞతలు**



**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** -రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన రాష్ట్ర బడ్జెట్ లో మైనారిటీల సంక్షేమానికి రూ.6090 కోట్ల భారీ బడ్జెట్ ను కేటాయించడం హర్షణీయం అని కర్నూలు జిల్లా పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుభాన్ పేర్కొన్నారు.గత ఏడాది బడ్జెట్ కంటే ఈసారి రూ. 656 కోట్లు అదనంగా సబ్ ప్లాన్ అమలు ద్వారా మైనారిటీ ల అభ్యున్నతికి ఏపీ సీఎం. నారా చంద్రబాబు నాయుడు మరింత కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ మేరకు మైనార్టీ ముస్లింలు రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు.2026 - 2027 వార్షిక బడ్జెట్ పై ప్రశంసల జల్లు కురిపించారు. సీఎం చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని మైనారిటీ ల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కట్టు బడి ఉందన్న విషయాన్ని ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిదర్శనమని,సీఎం చంద్రబాబు నేతృత్వంలో ఆర్థిక మంత్రి వయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మైనారిటీ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతతో కూడిన బడ్జెట్ మొత్తాన్ని ప్రకటించడం జరిగిందన్నారు. మైనారిటీల అభివృద్ధికి సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కంకణబద్ధంగా కృషి చేస్తున్నదని అన్నారు.2025-2026 బడ్జెట్ లో రూ. 5434 కోట్లు కేటాయించగా 2026 - 2027 బడ్జెట్ లో అదనంగా రూ. 656 కోట్లు కేటాయించి మొత్తం రూ.6090 కోట్లు బడ్జెట్ కేటాయించడం జరిగిందని గుర్తు చేశారుమైనారిటీ లకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని అన్నారు. మైనారిటీ సబ్ ప్లాన్ ద్వారా ఇతర శాఖల ద్వారా మైనారిటీ లు లబ్ది పొందేందుకు వీలుగా సబ్ ప్లాన్ కు రూ.3133 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు. మైనారిటీ ల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అదేవిధంగా విజయవాడ ఎంబర్మేషన్ పాయింట్ నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు ఒక్కొక్కరికి ఒక లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం,ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాల నిర్మాణానికి రూ.1000 కోట్లు, ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనాలు చెల్లించుటకు నిధులు కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మైనారిటీల సంక్షేమాభివృద్ధికి కట్టుబడి పని చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మైనారిటీల సంక్షేమాభివృద్ధికి కృషి చేస్తున్న న్యాయ,మైనార్టీ వ్యవహారాల శాఖమంత్రి ఎన్ఎండి ఫరూక్,పార్టీ పదవుల్లో ముస్లిం మైనారిటీలకు సముచిత స్థానం కల్పిస్తున్న ఆలూరు తెదేపా ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# తునికాకు ప్రూనింగ్ పనులను ప్రారంభించాలి

**పెండింగ్ బోనస్ చెల్లించాలని**

**DFO కార్యాలయం వద్ద ధర్నా.**




**చింతూరు ఫిబ్రవరి 18ప్రజాజ్యోతి :** 2026 తునికాకు సేకరణ పనులు ప్రూనింగ్ ప్రారంభించాలని 2012 నుండి తునికాకు సేకరించిన కట్టలకు ప్రభుత్వం ప్రకటించిన బోనసును కార్మికులకు చెల్లించాలని కోరుతూ సిపిఎం పోలవరం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చింతూరు ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించడం జరిగినది. బుధవారం నాడు చింతూరు సిపిఎం పార్టీ కార్యాలయం నుండి చింతూరు సెంటర్ మీదుగా కార్మికులను ప్రదర్శనగా ఫారెస్ట్ డివిజన్ కార్యాలయం చేరుకోవడం జరిగినది కార్యాలయం వద్ద కార్మికులకు 2026 తునికాకు సేకరణ ప్రూనింగ్ పనులు గ్రామాల్లో చేపట్టాలని పెండింగ్ బోనస్ ని చెల్లించాలని నినాదాలు చేస్తూ నిరసన తెలియజేసినారు అనంతరం కార్యాలయం సూపరిండెంట్ కి తునికాకు సేకరణ పెండింగ్ బోనస్ చెల్లించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందించడం జరిగినది అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం రాజులు, జిల్లా కమిటీ సభ్యులు సిసం సురేష్ లో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో తునికాకు సేకరణ స్థానిక గిరిజన గిరిజనేతర పేదలకు ప్రధాన ఆదాయ వనరుగా ఉన్నదని ప్రభుత్వం తునికాకు సేకరణ పై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తుందని దీని ఫలితంగా ఈ ప్రాంత ప్రజలకు ఆదాయాన్ని నష్టపోతారని తక్షణమే టెండర్లను పూర్తి చేసి ప్రభుత్వం పనులు చేపట్టాలని కోరారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సహజ వనరులు కొండలు, గుట్టలు జల వనరులు ఇతర సహజ సంపదపై కార్పొరేట్ సంస్థలకు అధికారాన్ని ధారాధత్వం చేసేదానికి చట్టాలు మార్చి స్థానికంగా ఉన్న ఆదివాసి హక్కులను దెబ్బతీస్తాయి కానీ పేదలకు వెనుకబడినటువంటి వర్గాలకు న్యాయం చేసేటటువంటి చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తూ న్నాయని అన్నారు అంతేకాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని నివసిస్తున్న గ్రామాల ప్రజానీకానికి రోడ్లు విద్యుత్ సౌకర్యాలు మరియు త్రాగునీటి ఇతర ప్రభుత్వ విద్యాసంస్థల్లో లాంటి ఏర్పాటు చేయడానికి రిజర్వు ఫారెస్ట్ పేరుతో అడ్డు చెబుతూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నటువంటి విధానాలు ప్రభుత్వం వైపు నుంచి ఉన్నాయని తక్షణమే ఏజెన్సీ ప్రాంతంలోని రోడ్లు నిర్మాణానికి ప్రభుత్వ అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ప్రభుత్వం 2012 నుంచి తునికాకు సేకరించినటువంటి కార్మికులకు బోనస్ రూపంలో రావలసిన 500 కోట్ల రూపాయలను చెల్లించకుండా తన ఖజానాల్లో నిలువ చేసుకొని కష్టపడిన కార్మికులకు అన్యాయం చేస్తుందని తక్షణమే పెండింగ్ బోనస్ ని విడుదల చేసి కార్మికులకు అందించాలని అన్నారు తునికాకు కట్ట రేటును ఐదు రూపాయలుగా ప్రకటించి కార్మికులకు కష్టానికి విలువ పెంచాలని ఈ ప్రాంతంలోని తునికాకు సేకరణ కార్మికులకు ప్రమాదం జరిగితే 20 లక్షల రూపాయలు చెల్లించే విధంగా ఫారెస్ట్ అధికారులకు తునికాకు సేకరణ విధానాన్ని రూపొందించి కార్మికులకు న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు సోయం చినబాబు, మండల నాయకులు పోడియం లక్ష్మణ్, చింతా రాంబాబు, కారం సుబ్బారావు, సవలం కన్నయ్య, పొదయం జానీ మొట్టుశీ రాజయ్య.కారం మనోజ్ రవ్వ జోగయ్య, రవ్వ బొజ్జయ్య, అడివి మహేష్, తదితరులు పాల్గొన్నారు

# ఉచిత ఇసుక పాలసీ ఎక్కడ...?

## ప్రభుత్వాన్ని ప్రశ్నించిన ఎమ్మెల్యే విరుపాక్షి

## కూటమి ప్రభుత్వంలో యదేచ్ఛగా ఇసుక దందా అంటూ విమర్శ

**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని మార్లమడికి గ్రామం వద్ద ప్రవహిస్తున్న వేదవతి నది నుంచి టిడిపి నాయకులు ఇసుకను అక్రమంగా ట్రాక్టర్ కు రూ. 500 రూపాయల చొప్పున వసూలు చేసుకుని ఇసుక తరలిస్తున్నారని, కూటమి ప్రభుత్వంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక దందా నడుస్తుందని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మండిపడ్డారు.ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి బుధవారం వేదవతి నదిని పరిశీలించారు.వేదవతి నది ఇసుక రీచ్‌ల వద్ద జరుగుతున్న వ్యవహారాలపై ఆయన తీవ్ర స్థాయిలో స్పందించారు.వేదవతి నది నుంచి ఇసుకను తరలిస్తున్న ప్రతి ట్రాక్టర్‌కు ట్రిప్పుకు రూ.500 రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ అక్రమ వసూళ్లకు టీడీపీ నాయకులే కారణమని, వారి కనుసన్నల్లోనే ఈ దోపిడీ జరుగుతోందని మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తూ,అధికార బలంతో కొంతమంది సొమ్ము చేసుకుంటున్నారని విమర్శించారు. సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉచిత ఇసుక





పాలసీ అంటున్న కింది స్థాయి టిడిపి నాయకులు మాత్రం దందా వసూలు చేస్తున్నారన్నారు.. ఇక్కడున్న మండల అధికారులు నిమ్మకు నీరెతినట్టుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇక్కడ ఒక రోజు కు రూ.50 వేల రూపాయలు నుండి రూ.1 లక్ష వరకు దందా అవుతుంది, ఈ డబ్బులు , నారా లోకేష్ కా, లేకపోతే టీడీపీ ఇంచార్జ్ కి ముడుతున్నాయో అర్థం కావడం లేదు అన్నారు.ఇల్లు కట్టుకోవడానికి ఇసుక కావాలంటే టీడీపీ కండువా వేసుకుంటే ఇసుక ఎంతైనా తోలుకోవచ్చు లేకపోతే ట్రాక్టర్ ను సిజ్ అవుతుంది అని టీడీపీ నాయకులు బెదిరిస్తునారని మండిపడ్డారు. ఇక్కడ ఉన్న పోలీస్ అధికారులు కూడా అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా సామాన్య ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు అని అన్నారు.ప్రజల కోసం అవసరమైతే ఇసుక దందా ఆపేంత వరకు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగుతామని హెచ్చరించారు.ప్రజలకు ఎల్లపుడు అండగా ఉంటా అని భరోసా ఇచ్చారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో అక్రమ ఇసుక దందాపై ఆదోని సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.సబ్ కలెక్టర్ స్పందిస్తూ వేదవతి నదిలో అక్రమ ఇసుక తరలింపు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ షఫీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షుడు గిరి,నాయకులు శేషప్ప,కృష్ణ,హనుమప్ప,గోవిందు,కొండ అమరేష్, శేఖర్, రఫీక్, వీరేష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్ లో మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేసిన పి డిఎఫ్ యు నాయకులు



**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్.యు ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ మున్సిపల్ ఉన్నంత పాఠశాల నందు మధ్యాహ్న భోజనం తనిఖీ చేయడం జరిగింది.ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం నిర్వహిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ట్రెజరర్ బి.రోహిత్ నియోజ కవర్గ నాయకులు రాజేష్, పవన్, రాజు, సందీప్, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## చదవుతోనే ఉజ్వల భవిష్యత్తు....

"పది"లో మంచి మార్కులతో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్

ఘనంగా సరస్వతి పూజ



**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని,విద్యార్థులు ఇష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కబీర్ సాబ్ ఆకాంక్షించారు.బుధవారం హోళగుంద జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నందు 10 వ తరగతి విద్యార్థులకు సరస్వతి పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కబీర్ సాబ్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణులయి పాఠశాలకు, మండలానికి రాష్ట్రస్థాయిలో మంచి గుర్తింపు తేవాలని అన్నారు.ఒత్తిడికి లోను కాకుండా ఇష్టపడి చదువుకొని పరీక్షలు రాయాలని సూచించారు.ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులు ప్రతి సబ్జెక్టు లో మంచి మార్కులు పొందడానికి అనుసరించవలసిన మెళుకువలు వివరించారు.

## భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా ముత్యాలమ్మ తల్లి వార్షికోత్సవం



**ఎటపాక, ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :** నెల్లిపాక గ్రామంలో గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పుట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఉదయం వేళ ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించి అమ్మవారిని పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారి దర్శనార్థం గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఉత్సవాల సందర్భంగా మహిళలు సంప్రదాయ బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన శోభాయాత్ర ఆకట్టుకుంది. మంగళ వాయిద్యాల మధ్య జై ముత్యాలమ్మ నినాదాలతో ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. గ్రామమంతా భక్తిరసమయం అయింది.సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, హరికథలు భక్తులను అలరించాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించి వందలాది మంది భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. గ్రామానికి శాంతి, ఐశ్వర్యాలు, సౌభాగ్యాలు కలగాలని పెద్దలు ఆకాంక్షించారు.

## గ్రామాలకు రోడ్లు వేయాలని కోరుతూ ఐ టి డి ఏ ముందు ప్రదర్శన ధర్నా.



**చింతూరుఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** చింతూరు మండలంలోని ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీ లోని గ్రామాల ప్రజలు పేగ సర్పంచ్ పాయం చంద్రయ్య, ఏవీఎస్పీ నాయకులు జల్లి నరేష్ ఆధ్వర్యంలో బుధవారం చింతూరు ఐటీడీఏ ముందు ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం ఐటిడిఎపిఓ శుభం నొక్వాల్ కు వినతిపత్రం అందజేశారు. ఆ వినతి పత్రంలో ఏడుగురాళ్లపల్లి నుండి మల్లంపేట వరకు ఉన్న బీటీ రోడ్డు మరమ్మత్తులు చేపట్టి బ్రిడ్జిల చేపట్టాలని, పేగ నుండి సర్వేల వరకు రోడ్డు, అల్లిగూడ నుండి కొమ్మనాపల్లి వరకు రోడ్లు నిర్మాణం చేపట్టాలని కోరారు. మల్లంపేట నుండి ఏడుగురాళ్లపల్లి వరకు గల రోడ్డు 2021 సంవత్సరంలో సుమారు 18 కిలోమీటర్ల బిటి రోడ్డు మంజూరు అయిందని అందులో మల్లంపేట నుండి అల్లిగూడెం వరకు ఆరు కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తి అయిందని, తదుపరి పనులు అటవీ శాఖ అధికారుల అభ్యంతరాల కారణంగా నిలిచిపోయిందని, రహదారి పూర్తి అయితే 24 గ్రామాలకు చెందిన సుమారు 7000 మంది ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. దీనివల్ల వైద్య సేవలు అంబులెన్సు రాకపోకలు సాగుతాయని, అల్లిగూడెం నుండి కొమ్మ నా పల్లి వరకు రహదారి బాగు చేస్తే తెలంగాణ రాష్ట్రం వరకు రాకపోకలు సాగుతాయి అత్యవసర చర్యల్లో భాగంగా నిర్మాణాలు చేపట్టి ప్రజల ప్రాణ భద్రత, అభివృద్ధి దృష్ట్యా అత్యవసర చర్యలలో భాగంగా తీసుకొని నిర్మాణాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పేగ సర్పంచ్ పాయం చంద్రయ్య, వైస్ ఎంపీపీ ఎడమ అర్జున్, ఏడుగు రాళ్లపల్లి సర్పంచ్ సవలం సత్తిబాబు, సరియం చిట్టిబాబు, సోడి శ్రీను, తోడం చంద్రయ్య, సోడి సీతయ్య, పీసా కమిటీ కార్యదర్శులు, ఉపాధ్యక్షులు తదితర గ్రామాల నుండి వచ్చిన సుమారు 300 మంది గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

## పన్ను బకాయిల వసూలు వేగవంతం చేయాలి

పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించిన డిఎల్పిఓ





**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – పన్ను బకాయిలను వేగవంతంగా వసూలు చేయాలని డిఎల్పిఓ తిమ్మక్క పంచాయితీ అధికారులను ఆదేశించారు.బుధవారం హోళగుంద మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం డిఎల్పిఓ తిమ్మక్క మాట్లాడుతూ...హోళగుంద మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో డిమాండ్ రూ.30,43,137 ఉండగా ఇప్పటివరకు రూ. 14,64,934 మాత్రమే పన్నులు కట్టించుకున్నారని తెలిపారు.ఫిబ్రవరి నెల 14వ తేదీ వరకు 50% పన్నులు వసూలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 48% పనులు మాత్రమే రాబట్టడం జరిగిందని తెలిపారు.పన్ను వసూలను వేగవంతం చేసి ఈనెల చివరిదాకా 100% చేయాలని సూచించారు.అదేవిధంగా మండల పరిధిలోని ఎల్లార్తి, నెరనికి, ఎండి హళ్లి, పెద్ద గోనెహాళ్ తదితర గ్రామాల్లో ఇప్పటివరకు 50% కంటే తక్కువ పన్నులు చెల్లించుకున్నారని అన్నారు.పన్ను వసూలులో వెనుకబడిన గ్రామాల్లో అదనపు సిబ్బందితో పన్నుల వసూలు వేగవంతం చేయాలని విశ్వసించారు. అదేవిధంగా వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో త్రాగునీటి ఇబ్బందులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామపంచాయతీలో వసూలు చేసే పన్నులతోనే శానిటేషన్,వీధి దీపాలు,డ్రైనేజీలు తదితర సమస్యల పరిష్కారం, సిబ్బంది జీతాలు,వివిధ అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సి ఉంటుందని గుర్తు చేశారు. కావున ఫిబ్రవరి నెల చివరి కల్లా 100% పన్నులు వసూలు చేసే విధంగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించి ప్రజలు తమ పన్నులను స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో ఆన్లైన్ నందు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్,సర్పంచ్ రంగమ్మ,సర్పంచ్ తనయుడు పంపాపతి,సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన ఆంజనేయస్వామి దేవాలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం



**హోళగుంద, ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి న్యూస్** – మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం ధ్వజస్తంభ పునః ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం పండితుల వేదమంత్రాల నడుమ ఉదయం 9-00 గంటలకు ధ్వజారోహణ, గోపూజ, గంగాపూజ, గణపతి పూజ, కలశ స్థాపన, పుణ్యహవాచన బ్రాహ్మణ పూజ, అంకుర్పాణ పూజ మహనైవేద్యం, మహా మంగళహారతి, శ్రీరామకోటి ప్రతిష్టాపన,సాయం కాలం గణపతి, వాస్తు రాక్షమ్మ హోమం, జలాధివాసం, స్వస్తి మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ నిర్మాణ దాత హనుమంత రెడ్డి, జెడ్పిటిసి తిమ్మారెడ్డి వారి కుటుంబ సభ్యులు,తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.అదేవిధంగా గురువారంఉదయం 9-00 గంటలకు విష్ణు సహస్రనామ మన్యు సూక్తహోమం నవగ్రహ పూజ, నీరదేవతాహోమం మహామంగళహారతి, సాయంకాలం క్షేత్ర పాలకహోమం ధాన్యాదివాస హోమం మహామంగళహారతి,శుక్రవారము ఉదయం దర్పణ దృష్టి దేవతలకు కుంభాభిషేకం, ప్రాణప్రతిష్ట, ఉదయం 11:21 ని,, లకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన ముహూర్తం సమయం అనంతరం కుష్మాండబలి, మహానైవేద్యము, మహా మంగళహారతి ఇత్యాతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు శ్రీ ఆంజనేయస్వామి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీ దేవమ్మ దేవి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



**హోళగుంద, ఫిబ్రవరి 18,ప్రజా జ్యోతి న్యూస్** –.మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలో గ్రామదేవత శ్రీ దేవమ్మ దేవి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో భాగంగా బుధవారం శ్రీ గురు గణపతి పూజ, దేవి నంది, పుణ్యవచనం, వాస్తు, సుదర్శన, నవగ్రహ, హోమ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గణపతి పరమేశ్వర అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చి చలవ బిందె ఊరేగింపుగా డోలులతో, కళాశాలతో దేవాలయానికి చేర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గురువారం శ్రీ గణపతి పూజ, దుర్గ హోమం, శ్రీ దేవమ్మ దేవి విగ్రహ ఊరేగింపు, పసుపు, కుంకుమ ఉడినింపు కార్యక్రమం, మరియు జలధివాస, క్షీరాధివాస, ధ్యానాదివాస, సయ్యదివాస శ్రీ సయ్యదివాస, శ్రీదేవి దీపోత్సవం, హోమాలు. శుక్రవారం మధ్యాహ్నం 12-10 గంటలకు వృషభలగ్న విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి శ్రీ దేవమ్మ దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి మహా మంగళహారతి ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలతో పాటు ఆలయ దర్శనానికి విచ్చేసిన భక్తులకు మూడు రోజులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ చేయకుండా బాధితుడికి చుక్కలు చూపించిన నిందితులు.. పోలీసుల ఎంట్రీ!

**పోరుమామిళ్ల అర్బన్ ఫ్రిబవరి 18( ప్రజా జ్యోతి ప్రతినిధి)** మద్ది కాయల బలరామిరెడ్డి తండ్రి సింగారెడ్డి, రెడ్డి నగర్, పోరుమామిళ్ల టౌన్ మరియు మండలం మరియు కావేటి నారాయణ తండ్రి పెద్ద కొండయ్య, ూు కాలనీ, పోరుమామిళ్ల టౌన్ మరియు మండలం, కడప జిల్లా అను వ్యక్తులు తమ పేరు మీద తప్పుడు ధృవపత్రాలను చూపించి, మోసపూరితమైన మాటలు చెప్పి పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామ రెవెన్యూ పొలం ఉన్న ఎ3.74 సెంట్ల భూమిని ఫిర్యాది అయిన ఆకుల సత్యనారాయణ, వయస్సు: 52 సంవత్సరాలు, తండ్రి: వెంకటయ్య, చింతలపల్లి గ్రామం, కలసపాడు మండలం, కడప జిల్లా అను వ్యక్తి కి రిజిస్టర్ చేయిస్తానని నమ్మించి మోసం చేసి =ం.1,30,90,000/- లకు విక్రయించి ఈ భూమికి గాను అడ్వాన్సుగా =ం.45,00,000/- ఫిర్యాది వద్ద నుండి డబ్బు ను తీసుకొని రిజిస్టర్ చేయలేదని ఈ దినం అనగా 17.02.2026 వ తేదిన పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు ఇవ్వగా రాజశ్రీ పోరుమామిళ్ల ూబఎ-×అంజూవవ్శీతీ ూ.హనుమంతు గారు మద్ది కాయల బలరామిరెడ్డి మరియు కావేటి నారాయణ లపై కేసు నమోదు చేయడమైనది.

## భక్తిశ్రద్ధలతో బసవ బుధవారం.



**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి పిబ్రవరి = 18 (యస్.భాస్కర్ రిపోర్టర్ ) :** కోవెలకుంట్ల మండల పరిధిలోని గ్రామాల్లో సి.యస్ఐ ఏసన్న.పెత్తీకోస్తు .తదితర సంఘాల క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగకు ముందు వచ్చే 40 రజుల శ్రమదినాల ప్రరంభ దినంనాడు భక్తి శ్రద్ధలతో బసవ బుధవారం హరివరం పాస్టేట్ రెవ:ప్రభాకర్ బాబుగారి ఆధ్వర్యాన జరుపుకున్నారు ఈరోజూన భక్తులు ఉపవాసం, పశ్చాతాపం పాటిస్తూ చర్చిలో నుదిటి పైబూడిదను ధరించి మనషీ నశ్వరతను గుర్తు చేసుకుంటారు.అనంతరం అయాన ఏసు క్రీస్తూ యెక్క జీవితచరిత్ర వివరించారు. జనంచేసిన పపాల విముక్తికీ ఎసూ క్రీస్తూ శిలువ ధారి అయ్యారని రెవ:ప్రభాకర్ బాబు గారు చెప్పారు అనంతరం కంపమల్ల సి.యస్ ఐ సంఘాకాపరులు ప్రతిమా,ప్రసాద్, కోదూరు.నాగేంద్ర లు ఆంధ్ర క్రైస్తవ కీర్తనలు పాడుతు శిలువలో క్రీస్తు పలికిన ఏడుమాటలు వివరించారు తలపై ముళ్లకిరీటము, భూజానశిలువ,భారము మేస్తూ కోరడా ధెబ్బలను భరించాడనీ కాళ్లూ చేతుల పై మేకులు దించిన రక్తం చిందిస్తూ శిలువ పై పలికిన క్షమాపణ రక్షణ అప్యాయత అవేధన శ్రమా సంపూర్ణత సంతృప్తీ అన్నమాటలనూ విశ్లేచించారు ప్రేమా .కరుణ. పంచ్చుకోవడంలోనే జీవీత పరమార్థం దాగివుందని లోకానికీ చాటి చెప్పడానికే శిలువ ఎసుకున్నాడని వివరించారు ఈ కార్యక్రమంలో సంఘా పెద్దలు సంఘంస్తూలు పాల్గోన్నారు



## అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అధికారులు అండగా ఉండాలి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్



**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అధికారులు అండగా ఉండాలి ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ హరి ప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం గుంతకల్లు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ లకు ఆర్డిటి సంస్థ పేదలకు ఎంతగానో కొన్ని దశాబ్ద కాలా ల నుండి సహాయపడిందని ఇప్పుడు ఫారిన్ కాంట్రిబ్యూ షన్ రెగ్యులేషన్ యాక్ట్ రెన్యువల్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వకపో వడం వల్ల వేరే దేశాన్ని ఆర్ డి టి సంస్థ తరలిపోయే అవకా శం ఉందని దీనివల్ల ఎస్సీ ఎస్సీ సోదరులు తీవ్రంగా నష్టపోతా రని తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఫారిన్ కాంట్రిబ్యూషన్ రెన్యువ ల్ ను యాక్ట్ ను రెన్యువల్ చేయాలని అలాగే పేదల పాలి ట వరంగా ఉన్న బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ ఆసుప త్రులు కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరుని పైన ఎంతైనా ఉందని పేర్కొన్నారు. అలాగే గుంతకల్లు పట్టణంలోని కసాపురం రోడ్డు నందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ ను 63 లక్షలతో 2018 లో నిర్మాణానికి పూనుకున్నప్ప టికీ అది ఇప్పటికి పూర్తి కాక పోవడం అత్యంత బాధాకరమ న్నారు. మున్సిపాలిటీలో పనిచేసేటువంటి వర్కర్లకు చేతులు వేసుకునే గ్లౌజులు, షూలు మరియు ముఖానికి వేసుకునే మాస్కులు లేక పోవడం అత్యంత బాధాకరమ న్నారు. అలాగే వివిధ అంశాల పై ప్రస్తావించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ తన పరిధిలో ఎస్సీ, ఎస్టీలపై దాడులు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందని, అలా చట్టపరమైన చర్యలకు పాల్పడితే, చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నా రు. ఎస్సీ ఎస్టీలను వేధిస్తే అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని డిఎస్పి ఆముదాల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎనిమిది మండలాల సిఐలు,ఎస్సైలు, ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎంఈఓ లు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో 18 పథకాలు!.. ఆదివాసీ బిడ్డ అద్భుత ప్రతిభ!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి)**నిరుపేద కుటుంబం,ఆదివాసీ ముద్దుబిడ్డ ఏజెన్సీ కుగ్రామంలో పుట్టింది.రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం .జాతీయస్థాయిలో 18 బెస్ట్ గోల్డ్ మెడల్స్ సాధించిన కుంజా రజిత,గెలుపే లక్ష్యంగా భారతదేశ కీర్తిని నలుదిక్కులా కీర్తింపజేసే విధంగా!చరిత్రకెక్కింది.2028 లో జరిగే ఒలింపిక్స్ కి మన భారతదేశం తరుపున (ఆడేందుకు)పరుగేట్టేందుకు సిద్ధమౌతుంది.ఇంతకీ కుంజా రజిత,ఎవరంటే పోలవరం జిల్లా కూనవరం మండలం,రామచంద్రాపురంలో మారుమూల కుగ్రామంలో పుట్టింది.మండల స్థాయిలోంచి జిల్లా స్థాయిలో,రాష్ట్ర స్థాయిలో, ఆతర్వాత జాతీయస్థాయిలో400 మీటర్ల పరుగుపందెంలో “గోల్డ్ మెడల్”సాధించి మన్యం సత్తా చాటింది.కోచ్ లేదు,కాళ్లకు షూస్ లేవు,సరైన ట్రైనింగ్ లేదు.కనీసం ప్రాక్టీసు చేసేందుకు ఆఊరిలో ఆట స్థలం కూడా లేదు.ఎవరి సపోర్టు లేదు,అయినా ఏదోచేయాలి ఏదోసాధిం చాలనే ఒకతపన నేడుజాతీయస్థాయిలో అద్భుతమైన గుర్తింపుతెచ్చిపెట్టింది.తననుతానే తీర్చిదిద్దుకుంది.పట్టుదల క్రమశిక్షణతో మక్కువతో పరిగెత్తింది.నేడునలుదిక్కులా తన గురించి మాట్లాడుకునే స్థాయికి చేరుకుంది.జాతీయస్థాయిలో పంగారుపథకం సాధించి చాంపియన్ గా నిలబడేందుకు దృఢసంకల్పంతో ముందుకు సాగుతోంది.తండ్రిమరణంతో కొద్దిగా ఆలోచనలో పడ్డా?దుఃఖాన్ని దిగమింగుకొని దేశం కోసంపోరాడుతోంది.అడవిలో పుట్టిన కుంజారజిత,అంతర్జాతీయ స్థాయిలోఆదివాసీసమాజానికి మంచిపేరుప్రతిష్టలు తీసుకువచ్చింది.మన కుంజా రజిత,నిన్ను తీర్చిదిద్దిన నీ గురువులకు నీవు సాధించిన సాధించే విజయాలే నీకు మార్గదర్శకాలు అవుతున్నాయని ఆశిస్తు!ఆల్ ది బెస్ట్,రజిత గాడ్ బ్లెస్స్ యు నీఈ జర్నీ వెనుక ఏజెన్సీవాసుల ఎప్పుడుఅండగా ఉంటాయి.!...

## మూలవంక ఉర్దూ జెడ్పీహెచ్ఎస్‌లో డీఎల్డీఓ మైతేలి సూచనలు

-- పదో తరగతి “ఉత్తీర్ణత శాతం పెంపుపై ప్రత్యేక దృష్టి




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి ఫిబ్రవరి 18 :** చింతకొమ్మ దిన్నె మండల పరిధిలోని జిల్లా పరిషత్ మూలవంక ఉర్దూ పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి డీఎల్డీఓ మైతేలి హాజరై విద్యార్థులు, ఉపాధ్యాయులతో చర్చించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పదో తరగతి విద్యార్థులు కష్టపడి, ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల విద్యా ప్రగతికి ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థి పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా ఆటస్థలాన్ని చదును చేసే కార్యక్రమం చేపడతామని, అందుకు తగిన సహకారం అందిస్తామని డీఎల్డీఓ తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు ఎండీ మునీమ్ ఆటస్థలానికి సంబంధించిన వివరాలను వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం సరస్వతి, ఉపాధ్యాయులు ఎర్షాద్, ఖదీర్, షీలా, రాజు, సత్తార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఇంజనీర్ అన్నా నాయక్ కూడా హాజరై తమ సహకారం అందిస్తామని తెలిపారు.

# పర్స్పెక్టివ్స్ ఇన్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్ బయోడైవర్సిటీ” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ను ప్రారంభం




**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) గుంతకల్లు నందు “పర్స్పెక్టివ్స్ ఇన్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్మెంట్ ఆఫ్ బయోడైవర్సిటీ” అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు ను బుధవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఏ. లక్ష్మయ్య అధ్యక్షతన బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మానికి ఆర్.జె. డి. సి. ఈ (కడప) డాక్టర్ కె. జ్ఞానేశ్వర్, శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ అనంతపురం బోటనీ హెచ్. ఓ. డి ప్రొఫెసర్ బి. రవి ప్రసాద్ రావు, శ్రీ వెంకటేశ్వర యూనివ ర్సిటీ జంతుశాస్త్ర విభాగం హెచ్. ఓ. డి ప్రొఫెసర్ ఎం. రాజశేఖర్, కర్ణాటక సైన్స్ కళాశాల ధార్వాడ్ బోటనీ విభాగం ప్రొఫెసర్ కోట్రేశ, వివిధ కళాశాలల నుంచి అధ్యాపకు లు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రాంతీ య సంయుక్త కళాశాలల విద్యా డైరెక్టర్ డాక్టర్ కే. జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ ఎస్కేపి కళాశాలలో బోటనీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే ఈ జాతీయ సదస్సు ఎంతో ప్రతిష్టాత్మకమైనదని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రొఫెసర్స్, లెక్చరర్స్, రీసర్చ్ స్కాలర్స్, విద్యార్థిని విద్యార్థు లు చక్కగా వినియోగించుకో వాలని కోరారు. స్థానిక జీవ వైవిధ్యాన్ని సంరక్షించడంలో యువత, పరిశోధకులు చురు కుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రస్తుతం జీవవైవిధ్యం గురించి చర్చించాల్సిన అవసరం ఎంతై నా ఉందని ఎన్నో జీవరాసులు మానవుని వికృతి చర్యల వల్ల అంతరించిపోయే దశలో ఉన్నాయని రకరకాల రసాయన ఉద్గారాల వల్ల భూమి వేడెక్కుతున్నదని ప్రకృతిలో సమతుల్యత కాపాడాల్సిన ఆవశ్యకత ఉందని దానికై ఈ సదస్సు తోడ్పడుతుందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవం కార్యక్రమం అనంతరం డాక్టర్. రవి ప్రసాద్ రావు జీవవైవిద్యం గురించి ఉపన్యసించారు. ఈ సంద ర్భంగా జీవవైవిద్యం గురించి మాట్లాడుతూ జీవవైవిద్యం అనేది భూమిపై ఉన్న అన్ని జీవరాసుల సమాహారమని మొక్కలు, జంతువులు, సూక్ష్మ జీవులు వాటి మధ్య ఉన్న పరస్పర సంబంధాలన్నీ జీవవై విద్యానికి చెందుతుంది. ప్రకృతిలో సమతుల్యతను కాపాడటంలో జీవవైవిద్యం ముఖ్యపాత్ర వహిస్తుందని పేర్కొన్నారు. మానవ కార్యకలాపాల వల్ల వాతావరణ పరిస్థితుల్లో జూ2 శాతం విపరీతంగా పెరుగుతుందని ఇది ఇలాగే కొనసాగితే జీవుల మనుగడే ప్రమాదంలో పడు తుందని పేర్కొన్నారు. మధ్యా హ్నం ప్రారంభమైన టెక్నికల్ సెషన్ లో భాగంగా ప్రొఫెసర్ ఎం. రాజశేఖర్ ఉపన్యసించా రు. తన ప్రసంగంలో ఆయన తన పరిశోధన ల ఆధారంగా ప్రమాదంలో ఉన్న స్థానిక జంతువుల సంరక్షణ అవస రాన్ని వివరించారు. గోల్డెన్ గేర్కో, సిలిండర్ లోరిస్, జర్డెన్ కౌసర్ వంటి అరుదైన మరి యు అంతరించిపోతున్న జాతులపై ఆయన మాట్లాడా రు. స్లండర్ ఫ్లోరిస్ దాని కళ్ళు, తోలు ఔషధాల కోసం ఉపయోగిస్తున్నారని అపోహల వల్ల చంపడం జరుగుతుందని అలాంటి నమ్మకాలకు శాస్త్రీ య ఆధారాలు లేవని పేర్కొ న్నారు. జీవవైద్యం సంరక్షణలో మొబైల్ యాప్ల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల జంతు శాస్త్ర విభాగం హెచ్. ఓ. డి జి. ఎల్ .ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ అంతరించిపోయిన వివిధ జీవరాసుల గురించి వాటికి కారణాలు జీవరాశులను పరిరక్షించాల్సిన ఆవశ్యకతలు వివరించారు.ఈ జాతీయ సదస్సులో బోటని విభాగం అధ్యాపకులు భీమ లింగయ్య కన్వీనర్ గా జంతు శాస్త్ర విభాగం హెచ్వోడి శ్రీమతి జమీల బీబీ కో కన్వీనర్ గా మరియు ఇతర అధ్యాపకుల సహకారంతో నిర్వహించారు.

## ప్రజలపక్షాన గళమెత్తాలి!... ప్రజానాట్యమండలి పిలుపు!...

**వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి)**అణగారినవర్గాల సమస్యలపై, సామాజిక అన్యాయాలపైకళారూపాల ద్వారా ప్రజలను చైతన్యపరచడమే ప్రజానాట్యమండలి ప్రధాన లక్ష్యమని సంఘంనేతలు ఉద్ఘాటించారు.బుధవారం వరరామచంద్రాపురం,మండలంలోని అడివివెంకన్నగూడెం అమరజీవి కె పెంచలయ్య,నగర్ లో ప్రజానాట్యమండలి ప్రధమ మండల మహాసభనిర్వహించడం జరిగింది.ముందుగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సభ్యులు సి.హెచ్ సుబ్బారావు, జెండాఆవిష్కరించారు.తదుపరి యు.టి.ఎఫ్,సీనియర్ నాయకులు సున్నం రాజులు,ఆదివాసి గిరిజన సంఘంజిల్లానాయకులు పులి సంతోష్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఐ.వి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ఆయన మాట్లాడుతూ సామాజిక పరిస్థితులు మరియు సాంస్కృతిక ఉద్యమాలఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఈక్రింది తీర్మానాలను ఆమోదించారు.ప్రజాసమస్యలపై పోరాటం పెరుగుతున్న ధరలు, నిరుద్యోగంమరియు సామాజిక వివక్షపైపాటలు,నాటకాలు మరియు యువతను చెడు వ్యసనాలకి దూరంచేయటం ప్రదర్శనల ద్వారాప్రజల్లో



అవగాహన కల్పించాలని నిర్ణయించామన్నారు.? గ్రామస్థాయి నుంచి కళాకారులను ఏకంచేసి,అంతరించిపోతున్న జానపద కళారూపాలను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు.యువతకు అభ్యుదయ భావజాలంపై అవగాహన కల్పించేందుకు, సాంస్కృతిక రంగంలోమెలకువలు నేర్పేందుకు వేసవిశిక్షణ శిబిరాలను నిర్వహించాలని నిర్ణయించారు.ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వతీరును ఎండగట్టేలా ‘ప్రజాచైతన్యయాత్రలు’ చేపట్టనున్నట్లు ప్రకటించారు.కళ అనేది కేవలంవినోదం కోసంకాదని,సమాజ మార్పుకోసం ఒక ఆయుధంలా పనిచేయాలని పేర్కొన్నారు.రాబోయే రోజుల్లో జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో కమిటీలనుబలోపేతం చేయాలని, చైతన్యగీతాలాపనతో ప్రజల్లోకి వెళ్లాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.?ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధి ఎం.పి.పి కారం లక్ష్మి, గిరిజన సంఘం మండల నాయకులు కారం సుందరయ్య, సి.పి.ఎం, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామ్మూర్తి, సుధీర్,రాజు,సి.ఐ.టి.యు మండల కన్వీనర్ గొర్రె రాజు, ఐద్వా నాయకురాలు మాజీ సర్పంచ్ కుంజా నాగిరెడ్డి, ప్రజానాట్యమండలి కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 23, 24 తేదీలలో!.. నిరాహారదీక్ష!..

### బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి!..

### వేతనాలు పెంపు, మినీ సెంటర్ల మార్పుపై డిమాండ్!..



**వి.ఆర్.పురం,ఫిబ్రవరి18(ప్రజాజ్యోతి)**అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల చిరకాలడిమాండ్ల సాధనకోసం మండలంలో పోరాటంమళ్ళీ మొదలుకానుందని,ఫిబ్రవరి 23,24,తేదీలలో కూనవరం ఐ.సీ.డీ.ఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద రెండు రోజుల పాటు “నిరహారదీక్ష” చేపట్టనున్నట్లు అంగన్వాడీ యూనియన్ నాయకురాలు జిల్లా సి.ఐ.టి.యు జిల్లా నాయకురాలు రాజేశ్వరి,స్పష్టంచేశారు. బుధవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ఫిబ్రవరి నుండి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అంగన్వాడీల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ యూనియన్లు ప్రభుత్వానికి విన్నవించాయి. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమిస్తున్న అంగన్వాడీలకు కనీస వేతనం,సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు పేర్కొన్నారు.అంగన్వాడీలకు కనీస వేతనం రూ26,000/- ఇవ్వాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా గౌరవవేతనాన్ని సవరించాలని కోరారు.మినీ సెంటర్ల అప్‌గ్రేడేషన్ పెండింగ్‌లో ఉన్న 1810 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి వర్కర్లకు క్వాలిఫికేషన్ రిలక్సేషన్ ఇచ్చి వెంటనే ప్రక్రియపూర్తి చేయాలని కోరారు.సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలుకు గైడ్‌లైన్స్ రూపొందించాలని,అలాగే, వేతనంతోకూడిన మెడికల్ లీవ్ సౌకర్యంకల్పించాలి.సంక్షేమ పథకాలు అర్బన్,రూరల్ అనే తేడా లేకుండా అంగన్వాడీలందరికీ ప్రభుత్వసంక్షేమ పథకాలను వర్తింపజేయాలని సూచించారు. హెల్పర్ల ప్రమోషన్లకు నిర్దిష్ట గైడ్‌లైన్స్ తేవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న164 సూపర్వైజర్ పోస్టులను వెంటనే భర్తీచేయాలని.మేనెలఅంతా వేసవిసెలవులు ఇచ్చేలా తక్షణమే జీ.ఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.?అంగన్వాడీ కేంద్రాలనుబలోపేతంచేసేదిశగా 5 ఏళ్లలోపు పిల్లలందరూ అంగన్వాడీల్లోనే ఉండేలా జీ.ఓ ఇవ్వాలనికోరారు.?లబ్ధిదారులకు ఇచ్చేబియ్యం,ఆయిల్,కం దిపప్పు పరిమాణాన్నిపెంచాలని,ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలను సవరించాలని,కేంద్రాలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయాలని,ప్రీ-స్కూల్ పిల్లలకు సాయంత్రంపూట స్నాక్స్ అందించడంతోపాటు,వారికికూడా ‘తల్లికి వందనం’ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీలసేవలను గుర్తించి,ఈబడ్జెట్‌లో తగిన కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలోతమ పోరాటాన్నిఉధృతం చేస్తామని” అంగన్వాడీ సంఘాలప్రతినిధులు స్పష్టం చేశారు.

## శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ జగదీష్



**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** బుధవారం అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీష్ ఐపీఎస్ కసాపురం నెట్టికంటి ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ మేడేపల్లి విజయరాజు,వేద పండితులు, అర్చకులు ఎస్పి కి స్వాగతం పలికారు.అనంతరం స్వామి వారి శేష వస్త్రం,చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుత్తిలో దుమ్ముతో 67వ జాతీయ రహదారిపై వాహనదారులు అవస్థలు



**గుత్తి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** గుత్తి పట్టణ శివారులోని చెరువు కట్ట సమీపంలో గుంతకల్లు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమైన రోడ్డుకు అధికారులు ఎర్రమట్టితో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. అయితే, వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండటంతో విపరీతమైన దుమ్ము లేస్తోంది. దీనివల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి తాత్కాలిక పనుల కంటే శాశ్వత పరిష్కారంగా నూతన రోడ్డు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ రహదారి గుండా నిత్యము ఎన్నో హై లోడ్ లారీలు బస్సులు ఆటోలు బైకుల ద్వారా ఎంతో మంది ప్రయాణికులు పరాయిస్తూ ఉంటారు అయితే ఈ దుమ్ము ధూళి వల్ల చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారు . ఎదురుగా వస్తున్న వాహనాలు ఈ దుమ్ములో కనపడక మోటార్ వాహనాలలో కిందపడిన సందర్భాలు చాలా ఉన్నాయి నిత్యము 67వ జాతీయ రహదారిపై అధికారులు అనధికారులు రాజకీయ నాయకులు తిరుగుతూనే ఉంటారు ప్రజలు అడుగుతున్న శాంక్షన్ అయింది అంటున్నారు గానీ ఇంతవరకు ప్రాసెస్ అయితే జరగలేదు గుంతలు పడితే మన్ను తోలుతున్నారు తప్పా శాశ్వత పరిష్కారం అనేది జరగలేదు శాశ్వత పరిష్కారం కావాలని గుత్తి ప్రజలు కోరుకుంటున్నారు

## శుక్రవారం ఆయా గ్రామాల్లో వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం



**తాళ్లపూడి, ఫిబ్రవరి18,ప్రజాజ్యోతి న్యూస్ :** ప్రక్కిలంక 33 /11 కేవీ సబ్ స్టేషన్ మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్ నారాయణ అప్పారావు ప్రకటన విడుదల చేసినట్లు తాళ్లపూడి ఎలక్ట్రికల్ ఏఈ జి శ్రీనివాసరావు తెలిపారు.కావున ఉదయం 3 గంటల నుండి 8 గంటల వరకు మరలా మధ్యాహ్నం 2 గంటల నుండి 6:00 వరకు విద్యుత్ సరఫరా ఇవ్వడం జరుగుతుందన్నారు.కావున ప్రక్కిలంక సబ్ స్టేషన్ పరిధిలోగల ప్రక్కిలంక, తాడిపూడి, కుకునూరు, వేగేశ్వరపురం, బల్లిపాడు, పోచవరం ,రాగోలపల్లి, తుపాకులగూడెం, గజ్జరం ,వీరభద్రపురం వీరభద్రపురం గ్రామాలకు వ్యవసాయ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని కావున దీనికి రైతులందరూ సహకరించాలని కోరారు

# ధ్వజా అవరోహణతో ముగిసిన యాగంటి బ్రహ్మోత్సవాలు





## వైభవంగా నాగవల్ళి,వసంతోత్సవం,తెప్పోత్సవం

## ముగిసిన యాగంటి శివదీక్షలు

## దీక్ష విరమించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల రెడ్డి

**కోవెలకుంట్ల (బనగానపల్లె )(ప్రజా జ్యోతి పిబ్రవరి =18 )(యస్. భాస్కర్ రిపోర్టర్ ) :** బనగానపల్లె మండలం ప్రముఖ సేవలు యాగంటి శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో గత నెల 14 నుంచి నుండి బుధవారం వరకుఅత్యంత వైభవంగా జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ద్వజాఅ వరోహణతో ముగిశాయి. వరుసగా ఐదు రోజులపాటు జరిగిన ఈ బ్రహ్మోత్సవాలు తిలకించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీ ఉమామహేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. భక్తుల కోసం ఆలయ ఈవో ,అసిస్టెంట్ కమిషనర్ డి పాండురంగారెడ్డి ఆలయ చైర్మన్ బండి చంద్రమౌళి రెడ్డిలు ఆలయ సిబ్బంది ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఘనంగా ఏర్పాట్లు చేశారు. ఉదయం యాగంటి శివదీక్ష విరమణ అనంతరం ఆలయ సిబ్బంది ,అర్చకస్వాముల ఆధ్వర్యంలో నాగవల్లి, వసంతోత్సవం, తెప్పోత్సవం కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి.

### యాగంటిలో భక్తి శ్రద్ధలతో శివదీక్ష విరమణ

### దీక్ష విరమించిన పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రామభూపాల రెడ్డి

మహాశివరాత్రి ఉత్సవ ఉత్సవాల భాగంగా ఐదవ రోజున బుధవారం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి శివదీక్ష విరమణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో వైభవంగా ముగిసింది.మండల, అర్ధమండల శివదీక్ష చేపట్టిన శివ స్వాములు తమ సమీపంలోని ఆలయాల్లో ఇరుమడి ధరించి పాదయాత్రగా బయలుదేరి యాగంటి ఉమామహేశ్వర స్వామి సన్నిధిలో ఇరుముడి దించి, మాలవిసర్జన చేసి శివదీక్ష విరమించారు. ఈ దీక్ష విరమణలో నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే, శివస్వామి దీక్షకు అంకురార్పణ చేసిన గురుస్వామి కాటసాని రాంభూపాల్ రెడ్డి పాతపాడు వద్ద దేవస్థానం ఏర్పాటుచేసిన ప్రత్యేక శిబిరంలో ఇరుముడి ధరించి అక్కడి నుంచి పాదయాత్రగా యాగంటి క్షేత్రం చేరుకొని స్వామి సన్నిధిలో ఇరుముడిని దించి మాలధారణ మాల విసర్జన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన పూర్ణాహుతి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆయన సతీమణి శ్రీమతి కాటసాని ఉమా మహేశ్వరమ్మ వారి తనయుడు వైఎస్సార్సిపి యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి దంపతులు హోమములో పాల్గొన్నారు. అనంతరం దీక్ష విరమణ చేసేందుకు విచ్చేసిన శివ స్వాములకు, వారి కుటుంబ సభ్యులకు, భక్తులకు కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే శ్రీ ఉమామహేశ్వర నిత్య అన్నదాన సత్రంలో అన్నదాన వితరణ కావించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి,నియోజకవర్గ వైఎస్సార్సీపీ నాయకులు కాటసాని ప్రసాద్ రెడ్డి, అవుకు మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, నిత్యాన్నదానసత్రం ప్రధాన కార్యదర్శి మల్లిరెడ్డి దస్తగిరి రెడ్డి పాల్గొన్నారు.

# 22 న టిడిపి నూతన కార్యాలయానికి శంఖుస్థాపన



## జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి

**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ఈ నెల 22 వ తేదీ తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు భూపేష్ రెడ్డి తెలిపారు. కడప నగరంలోని అక్కాయపల్లెలో ఉన్న టిడిపి కార్యాలయ ఆవరణలో నూతన కార్యాలయ నిర్మాణం చేపడుతున్నట్లు టిడిపి కార్యాలయంలో మీడియాకు తెలిపారు. ఈ శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, జోన్ ఇంచార్జి బీద రవిచంద్రతో పాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు హాజరువుతరాన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని రాష్ట్ర, జిల్లా కమిటి, అనుబంధ సంఘాల టిడిపి నేతలు, పార్లమెంట్, నియోజకవర్గ, మండల పార్టీ నేతలు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జి లు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. మీడియా సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి జబీవుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిశెట్టి చంద్ర, అధికార ప్రతినిధి చరణ్, మీడియా కో ఆర్డినేటర్ జనార్దన్, కార్యాలయ కార్యదర్శి సంపత్ లు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి వార్తకు స్పందన

# ఆర్టీసీ బస్టాండ్ ను సందర్శించిన డిపో మేనేజర్ సౌకర్యాలు కల్పిస్తాం.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
18 Feb 2026 - Page 9

**చింతూరు బస్ స్టాండ్.. ప్రయాణికుల ఇక్కట్లు**

అపరిశుభ్రంగా బస్టాండ్
బాత్రూములు అత్యంత దారుణం
తుప్పు పట్టిన స్తంభాలు మౌలిక వసతుల కల్పనలో
ఆర్టీసీ విఫలం చెందిన అధికారులు

**చింతూరు ఫిబ్రవరి 17 ప్రజా జ్యోతి :** చింతూరు ఆర్టీసీ బస్టాండ్ ప్రస్తుతం అధ్వానంగా మారింది. ప్రయాణికులు కూర్చోవడానికి కూడా అవకాశం లేదు. ఈ బస్టాండ్ లోని బాత్రూములు శుభ్రం చేసే నాధుడు లేక చాలా అపరిశుభ్రంగా ఉన్నాయి. వాటిను ఉపయోగించడం కష్టంగా మారి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి సౌకర్యం లేక ముక్కులు మూసుకున్నా దుర్వాసన వస్తుంది. ఈ పరిస్థితి ప్రయాణికులకు ముఖ్యంగా మహిళలు పిల్లలు వృద్ధులకు చాలా ఇబ్బందిని కలిగిస్తుంది.

స్తంభాల పరిస్థితి : చింతూరు ఆర్టీసీ బస్టాండ్ లోని స్తంభాలు తీవ్రంగా క్షీణించి తుప్పు పట్టి ఉన్నాయి ఇది బస్టాండ్ నిర్మాణం యొక్క నాణ్యతను ప్రశ్నార్థకంగా చేస్తుంది. తూర్పుగోదావరి జిల్లా ఏర్పడినప్పుడు గోకవరం డిపో మేనేజర్ ఈ బస్టాండును నిర్మాణం చేశారు. అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లా ( పాడేరు )కు బస్టాండ్ బదిలీ అయింది. ప్రస్తుతం పోలవరం జిల్లా ( రంపచోడవరం )కు ఈ బస్టాండ్ బదిలీ అయ్యింది. తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్ర కు బదిలీ అయిన తర్వాత జిల్లాలు మారడంతో ఈ పరిస్థితి నెల కొంది. ఇప్పటికైనా ఆర్ టి సి అధికారులు కలగజేసుకుని ఈ బస్టాండ్ ను అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఈ సమస్యపై జిల్లా ఉన్నతాధికారులు, స్పందించాలని ప్రయాణికులు కోరుతున్నారుఅధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తారని కోరుదాం.



**చింతూరు ఫిబ్రవరి 18ప్రజాజ్యోతి :** ప్రజా జ్యోతి పత్రికలో బుధవారం చింతూరు బస్టాండ్ లో ప్రయాణికుల ఇక్కట్లు అనే శీర్షికతో వార్త వెలువడిన సంగతి పాఠకులకు విధితమే. ఈ వార్తను పురస్కరించుకొని గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ బుధవారం స్పందించి చింతూరు బస్టాండ్ ను సందర్శించారు. ప్రజా జ్యోతి విలేఖరి తో ఆమె మాట్లాడుతూ పోలవరం జిల్లా ఏర్పడిన తర్వాత తమ డిపోకు ఈ బస్టాండ్ ను కేటాయించారని తెలిపారు. అనంతరం బస్టాండ్ లో ఉన్న అసౌకర్యాలను పరిశీలించారు. బాత్రూములను, ఆవరణాన్ని,నీటి సౌకర్యాన్ని, ఫ్యాన్లు, లైటింగ్ సౌకర్యం, స్తంభాల పరిస్థితి, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. అనంతరం డిపో మేనేజర్ సుచరిత మాట్లాడుతూ త్వరలోనే మౌలిక వసతులన్నీ ఏర్పాటు చేస్తామని, అలాగే చింతూరు ఐటీడీఏ పిఓ తో సంప్రదించి మినరల్ ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. డిపో మేనేజర్ సుచరిత తో పాటు డి సి మహేశ్వరరావు, ఏఈ శేషగిరిరావు, ఏజెంట్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నూరులో విద్యుదాఘాతంతో ఇల్లు దగ్ధం

## జిన్నూరులో గృహ ఉపకరణాలు, నగదు డాక్యుమెంట్స్ దగ్ధం



**పోడూరు, ( ప్రజా జ్యోతి ), జనవరి– 18 :** పోడూరు మండలం జిన్నూరు సూర్య కాలనీలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా యడ్ల రమేష్ మంగళవారం రాత్రి ఇల్లు దగ్ధమైంది. ఈ ఘటనపై బాధితుడు యడ్ల రమేష్, స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కుటుంబ సభ్యులు బంధువుల ఇంటికి వెళ్లారు. రమేష్ ఒక్కరే వేరే గదిలో పడుకోవడంతో తెల్లవారుజాము సుమారు మూడు గంటల సమయంలో వేరే గదిలో షార్ట్ సర్క్యూట్ జరగడంతో గది లోని బీరువా గృహపకరణాలు దగ్ధమయ్యాయి. బీరువాలో ఉంచిన రూ. 5000 నగదు, ఇంటి డాక్యుమెంట్స్, ఇతరత్రా పత్రాలు, గృహపకరణాలు, దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. పక్క గదిలో మంటలు పొగ రావడం గమనించే సమయానికి ప్రమాదం జరిగిందని ఆయన వాపోయారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరుతున్నారు.

# టీడీపీకి బాపట్లలో నూతన కేంద్రం

## పార్లమెంట్ కార్యాలయానికి శంకుస్థాపన

## 22న పండుగ వాతావరణంలో వేడుకలు



**బాపట్ల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్లలో తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయ నిర్మాణానికి ఈనెల 22వ తేదీ ఉదయం 10.30 గంటలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.బాపట్ల మండలంలోని బదిరుల పాఠశాల సమీపంలో రెండు ఎకరాల స్థలాన్ని కార్యాలయ నిర్మాణానికి కేటాయించామని, అన్ని అధికార అనుమతులతోనే పనులు ప్రారంభిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. అదేరోజు జిల్లా అధ్యక్షుడిగా మరోమారు నియమితులైన సలగల రాజశేఖర్ బాబు ప్రమాణ స్వీకార కార్యక్రమం కూడా జరుగుతుందని వెల్లడించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కొత్త జిల్లాల్లో పార్టీ కార్యాలయాల నిర్మాణం కొనసాగుతున్నదని తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# టీవీఎస్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసిన భూమా జగత్



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ అహోబిల లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి విచ్చేసిన టీవీఎస్ చైర్మన్ శ్రీనివాసన్ ను ఆళ్లగడ్డ టీడీపీ యువ నాయకుడు జగత్ విఖ్యాత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డి దర్శించుకోవడం జరిగింది.

# మూడురాళ్లపల్లెలో ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం.



**చాగలమర్రి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** చాగలమర్రి మండలం మూడురాళ్లపల్లె గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి మరియు శ్రీ షిరిడీ సాయినాధుని దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవం సందర్భంగా పూజారి దుర్భాక అనిల్ కుమార్ శర్మ అర్చకత్వంలో ఉదయం స్వామి వార్లకు పంచామృత అభిషేకములు , గణపతి పూజ , స్వస్తి పుణ్యహవాచనము , నవగ్రహ మంటపరాధన , కలశ స్థాపన ,పూర్ణాహుతి హోమం నిర్వహించారు.అదే విధంగా లోక కళ్యాణార్థం స్వామి అమ్మవార్లకు ఉభయదారుల చేత కళ్యాణం నిర్వహించారు.భక్తులు తండోపతండాలుగా వచ్చి భక్తి శ్రద్ధలతో తిలకించారు. కొత్తపల్లె వాస్తవ్యుల ఆధ్వర్యములో భజన బృందం ఏర్పాటు చేశారు.సాయంత్రం మహిళ భక్తులచే కోలాటం , స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పులి చిన్న ఓబుల్ రెడ్డి( రిటైర్డ్ ఇంజనీర్ ) ధర్మపత్ని పులి పద్మావతి , గ్రామ ప్రజలు , భక్తులు , తదితరులు పాల్గొన్నారు.



**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** బుధవారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్న గుంతకల్లు మండల ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి మరియు సహచరులు.

# నంది బాలోత్సవం లో మెరిసిన రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు.

## సైన్స్ ఫెయిర్ లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం, వ్యాసరచన జిల్లా లో రెండో స్థానం



**రుద్రవరం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు నంది బాలోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చాటుతూ పాఠశాలకు మంచి పేరు తెచ్చారు. జిల్లా స్థాయి సైన్సు ఫెయిర్‌లో విద్యార్థి కృప వర్ధన్ తన వినూత్న విజ్ఞాన ప్రదర్శనతో మొదటి బహుమతి సాధించి అందరి ప్రశంసలు అందుకున్నారు.అదేవిధంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విద్యార్థిని చరిత ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను నిరూపించారు. ఈ విజయాలతో రుద్రవరం ఆదర్శ పాఠశాల మరోసారి విద్యా, సృజనాత్మక రంగాల్లో తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ రజినీ విజేతలైన విద్యార్థులను అభినందిస్తూ, వారి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయాలకు సహకరించిన ఉపాధ్యాయ బృందం సిబ్బంది,మరి ముఖ్యంగా నాగేంద్ర, జ్యోతి ప్రియలకు పాఠశాల ప్రిన్సిపాల్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు,తల్లిదండ్రులు కూడా విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# రీ సర్వే ఘనత గత వైస్సార్సీపీ ప్రభుత్వాందే



**రంపచోడవరం మండలం ఫిబ్రవరి 18 : ప్రజా జ్యోతి రిపోర్టర్ బి లోకేష్**

ముసురుమిల్లి సచివాలయంలో నిర్వహించిన రెవిన్యూ గ్రామ సభకి హాజరైన ఎంపీటీసీ సభ్యులు వంశి కుంజం వారు మాట్లాడుతూ గతంలో మన పంచాయతిలో ఉన్న కొన్ని గ్రామాలు రిసర్వే పూర్తి అయ్యాందని చిన్న భారంగి లో గ్రామంలో ఈ వారం రోజులలో మొదలు పెడతారని రైతులు అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని,రిసర్వ్ ఘనత గత ప్రభుత్వం వైస్సార్సీపీ పార్టీదే అని సర్వే పూర్తియ్యిన గ్రామాలకు ఉన్నత అధికారులు దృష్టిలో పెట్టి వారికీ పాసు పుస్తకాలు వచ్చేలా చూడాలి తెలిపారు ఈ కార్యక్రమంలో పిసా ఉప అధ్యక్షులు విక నాగేశ్వరరావు,పిసా కార్యదర్శి శివశంకర్ రెడ్డి,వి ఆర్ వో ప్రభావతి,పంచాయతి కార్యదర్శి రాంబాబు,సర్వయర్ దేవా,బొబ్బా శేఖర్,కారం సంకురు దొర తదితరులు పాలొగొన్నారు.

## కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ



**గోకవరం ఫిబ్రవరి 18:: ప్రజా జ్యోతి రిపోర్టర్::** శ్రీహరిమణికంఠ విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు చేపట్టిన ప్రజా సేవ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. ఇందులో ముఖ్యంగా రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ కార్యక్రమం ఒకటి. సుమారుగా రెండేళ్ల నుంచి గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో గర్భిణీలు, అక్కడికి చికిత్స కోసం వచ్చే రోగులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రతి మంగళవారం పండ్లు, పాలు, రొట్టెలను కంబాల శ్రీనివాసరావు ఉచితంగా అందజేస్తున్నారు. ఈ మంగళవారం కూడా యధావిధిగా రామసేన సిబ్బంది వీరబాబు, సూర్య ప్రకాష్, గర్భిణీలు, రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను పంపిణీ చేసారు. తన సేవా కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతూనే ఉంటాయని, తన వద్దకు కష్టం అని వచ్చిన వారికి, లేదనకుండా సహాయం చేసి తిరిగి పంపిస్తున్నానని, కంబాల శ్రీనివాసరావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్త కేబుల్ రాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలను గజమాలతో సత్కరించిన పసుపులేటి లక్ష్మీనరసింహుడు



**శిరివెళ్ళ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా సిరివెళ్ళకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిలను మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పసుపులేటి లక్ష్మీనరసింహుడు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పేదల హక్కుగా ఉన్నదని అటువంటి పథకాన్ని నిర్వీర్యం చేయకుండా వలసలు వెళ్లకుండా పేదలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పసుపులేటి లక్ష్మీ నరసింహుడు వైఎస్ షర్మిల గారి ప్రచార రథం పైకి ఎక్కి గజమాలతో సత్కరించి కాంగ్రెస్ పార్టీకి ఉన్న అనుబంధాన్ని మరొకసారి గుర్తు చేసుకున్నారు.

## కూల్చిన వారాహి మండపం పునర్నిర్మాణం త్వరితగతిన ప్రారంభించాలి

– కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్



**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

హామీ ఇచ్చి అమలు చేయని అధికారుల నిర్లక్ష్య వైఖరిని తీవ్రంగా ఖండించారు.

హిందూ పరిరక్షకులమంటున్న కూటమి ప్రభుత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఘాటుగా విమర్శించారు. ఆధ్యాత్మిక ప్రదేశాల విషయంలో అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని హెచ్చరించారు. పునర్నిర్మాణం పూర్తయ్యే వరకు కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేసిశారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డీసీసీ సెక్రటరీ ఎల్లయ్య, మైనారిటీ నాయకులు మౌలాలి, గౌస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**విద్యుత్ లైన్లు మరమ్మత్తులు ,సబ్ స్టేషన్ మెయింటెన్స్ ,కండక్టర్ రిప్లేసింగ్ ఇతర మరమ్మత్తులు కారణంగా రేపు శుక్రవారం నాడు కింతలి ,లోలుగు ,పొందూరు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ పరిధిలో గల కింతలి ,కనిమెట్ట , మొదలవలస ,చిన్న బొడ్డేపల్లి , పెద్ద బొడ్డేపల్లి , సింగూరు , దల్లవలస ,పిల్లలవలస ,ధర్మపురం , బాణం , బాపిరాజు పేట , తానేం , పుల్లాజిపేట. మరియు బురిడీకంచరాం, నందివాడ,నరసాపురం అగ్రహారం, కేశవదాస్ పురం , రాపాక, కోటిపల్లి, ఇల్లయ్యగారి పేట, వి ఆర్ గూడెం,వావిలిపల్లి పేట, కృష్ణాపురం, రాపాక జంక్షన్, ఎరుకుల కాలనీ తదితర గ్రామాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాల నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

# అసెంబ్లీ సమావేశ కార్యక్రమాల్లో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం నాడు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఆళ్లగడ్డకు సంబంధించి 100 పడకల హాస్పిటల్ గురించి మాట్లాడడం జరిగింది.ఆళ్లగడ్డ ఏరియాలో 30 పడకల హాస్పిటల్ నుంచి 50 పడకల హాస్పిటల్ చేయడం జరిగిందని, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ చాలా అవసరమని సంబంధిత మంత్రి కి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలియ జేయడం జరిగింది.కర్నూలు చిత్తూరు చీం హైవే రోడ్ కు దగ్గరగా నాలుగు మండలాలు ఉన్నాయని ఇక్కడ ఎక్కువ శాతం ఆక్సిడెంట్లు జరుగుతున్నాయని సంబంధిత పరికరాలు ఆళ్లగడ్డలో లేకపోవడం వలన చాలామంది జీవితాలు కోల్పోతున్నారని, ఉదాహరణకు సొంత మా అమ్మగారికి యాక్సిడెంట్ అయితే సరైన సదుపాయాలు లేకపోవడం మా అమ్మగారిని మరియు అలాగే మా నాన్నగారిని కోల్పోవడం జరిగిందని, మా కుటుంబంలో జరిగినట్లుగా ఏ కుటుంబంలో జరగకూడదనే



ఉద్దేశంతోనే, ఆళ్లగడ్డకు వంద పడకల హాస్పిటల్ నిర్మించాలని దాన్ని నిర్మించడానికి సమయం పడుతుంది అనుకుంటే ఆళ్లగడ్డకు అంత వరకు ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని, ఎందుకంటే ఇటీవల కాలంలోనే ఎన్నో యాక్సిడెంట్లు ఆళ్లగడ్డ ఏరియాలో జరిగాయని, సమంత పరికరాలు లేకపోవడంతో చాలామంది చనిపోవడం జరిగిందని ఇలా ఎప్పటికీ జరగకుండా ఉండాలంటే కచ్చితంగా ట్రామా సెంటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత మంత్రిని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కోరడమైనది. ఈ సందర్భంగాసంబంధిత మంత్రి మాట్లాడుతూ ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మంత్రిగా ఉన్నప్పుడు 30 పడకల నుంచి 50 పడకల హాస్పిటల్ ను సాంక్షన్ చేయడం జరిగింది, ప్రభుత్వం మారడంతో అదెలాగా ఆగిపోయి మళ్ళీ ఇప్పుడు మన ప్రభుత్వంలో 50 పడకల హాస్పిటల్ నిర్మించడం జరిగిందని, 50 పడకల నుంచి 100 పడకల హాస్పిటల్ గురించి కచ్చితంగా సీఎం చంద్రబాబు నాయుడు తో మాట్లాడి రాబోయే రోజుల్లో నిర్మిస్తామని అలాగే 100 కిలోమీటర్ల కు ఒక ట్రామా సెంటర్ ఉండాలని కచ్చితంగా ఆళ్లగడ్డకు ట్రామా సెంటర్ ను వచ్చేలాగా చూస్తామని మంత్రి తెలియజేయడం జరిగింది.

## మంత్రి నారా లోకేష్ కు మరియు శాసనసభ స్పీకర్ కు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక



**ఆళ్లగడ్డ ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్ :** ఏపీ మంత్రి నారా లోకేష్, మరియు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడులను అహోబిలం బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు తప్పకుండా హాజరు కావాలని వారికి ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.



## పాయసం పల్లిలో మహిళ బ్రైన్ డెడ్.

**అవయవ దానం చేసిన తల్లిదండ్రులు.**

**సంగీత అవయవదానం తో నిలిచిన ఏడుగురి ప్రాణాలు.**

**నివాళులర్పించిన వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి.**





**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** విఎన్ పల్లి మం డలం పాయసం పల్లి గ్రామంలో బిటెక్ అమ్మాయి బాత్రూం లో క్రింద పడి స్పృహ కోల్పోయిన సుంకిరెడ్డి సంగీత (24). హుటాహుటిన తల్లిదండ్రులు కడప ప్రైవేట్ ఆసుపత్రికి తరలింపు. పరిస్థితి విషమించడంతో బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి రెఫర్ చేసిన డాక్టర్లు. బెంగ ళూరు లోని మణిపాల్ ఆసుపత్రికి తరలింపు. రెండు రోజులు గడిచిన పేషె ంట్ సహకరించకపోవడంతో బ్రెయిన్ డెడ్ గా నిర్ధారించిన డాక్టర్లు. అవయవదానం చేస్తే మరో ప్రాణాలను కాపాడిన వారతారని తల్లిదండ్రులకు విన్నవించిన డాక్టర్లు. అంగీకరించిన తల్లిద ండ్రులు ఈరోజు ఉదయం తెల్లవారుజామున నాలుగు గంటలకు డాక్టర్ల బృందం అవయ వాలు స్టోరేజ్ చేయడం జరిగింది.గుండె, ఊపిరితిత్తులు. కాలేయం, మూత్రపిండాలు. వాల్స్, నేత్రాలు బద్ర పరిచిన డాక్టర్లు. సంగీత కు శ్రద్ధాంజలి ఘటించిన డాక్టర్లు. పార్థివ దేహాన్ని తల్లిదం డ్రులకు అప్పగించిన డాక్టర్లు. నాలుగు గంటలకు స్వగ్రామం పాయసం పల్లి కి చేరిన మృతదేహం.

గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు. కడసారి చూపు కోసం తరలివచ్చిన గ్రామస్తులు, బంధువులు. గ్రామస్తుల కన్నీటి రోధనుల మధ్య సాగిన సంగీత అంతిమ యాత్ర. సంగీత పార్థివ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు పి రవీంద్రనాథ్ రెడ్డి. సంగీత కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని నింపిన రవీంద్రనాథ్ రెడ్డి. సంగీతం మృతి చెందుతూ మరో ఏడుగురికి ప్రాణం పోసింది. సంగీత తల్లిదండ్రులది చాలా గొప్ప మనసుని కొనియాడిన రవీంద్రనాథ్ రెడ్డి.

# ఎట్టకేలకు మోక్షం





**– సుమారు 26 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం**

**– అగ్రహారం వీధి నుండి ప్రభుత్వ కళాశాల కు కనెక్టివిటీ**

**– పనులను పరిశీలించిన మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో అగ్రహారం వీధిలో సీసీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ చొరవతో ఎట్టకేలకు మోక్షం లభించింది.
40 సంవత్సరాలుగా సరైన రోడ్డు నిర్మాణం లేక ఆ కాలనీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. వర్షాకాలంలో ఎక్కడ నీరు అక్కడ నిల్వ ఉండటంతో స్థానికులకు ఇక్కట్లు తప్పేవి కావు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక పట్టణంలో సీసీ రోడ్డు నిర్మాణాలు శరవేగంగా కొనసాగుతున్నాయి. అందులోభాగంగా అగ్రహారం వీధి రోడ్డు సమస్యను మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి, నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక ఎమ్మెల్యే కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన సానుకూలంగా స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని నిధులు మంజూరు చేశారు. ఈ మేరకు సుమారు 26 లక్షల రూపాయల నిధులతో అగ్రహారం వీధి నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల రోడ్డు వరకు ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులను బాడాన శేషగిరి బుధవారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అదే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గంలో ప్రతీ పంచాయతీలో ఉన్న గ్రామాల్లో సీసీ రోడ్లు , బీటీ , డ్రైనేజీ లను ఏర్పాటు చేయించి గ్రామాల రూపురేఖలను మారుస్తున్న ఘనత ఎమ్మెల్యే కూన రవికుమార్ కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా తమ ఎన్నో ఏళ్ల సమస్యను నెరవేర్చిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కు , ఉపాధ్యక్షులు బాడాన శేషగిరికి బ్రాహ్మణ వీధి వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# షేక్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వి.ఎస్. ముక్తియార్ కి ఘన సన్మానం.




**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్** : ది ప్రొద్దుటూరు స్వర్ణకారుల సంఘం వారు వి.ఎస్. ముక్తాయార్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ షేక్ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అయిన సందర్భంగా బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వి.ఎస్. ముక్తియార్ కృతజ్ఞతలు తెలుపుతూ కేవలం షేక్ లకు మాత్రమే కాకుండా అందరికీ తోడ్పాటుగా ఉంటానని తెలిపారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్యవైశ్య సభ అధ్యక్షుడు బుశెట్టి రామ్మోహన్, వి.ఎస్ ముక్తియార్ తో తనకున్న చిరకాల స్నేహం గురించి వివరించి ముక్తియార్ కి స్వర్ణకారుల సాధకబాధలు తెలుసు కాబట్టి వారికి కూడా ఎల్లప్పుడూ అండగా ఉంటూ వారికి సహకరిస్తూ ఉంటారని వివరించారు. అలాగే మరో గౌరవ అతిథి షరాబు వ్యాపారుల సంఘం ప్రొద్దుటూరు అధ్యక్షుడు కొప్పర్తి మధుసూదన్ మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా అందరికీ అండగా ఉంటారని అందరికీ అవసరం వచ్చినప్పుడల్లా సహాయం చేయడానికి ముందు ఉండే వ్యక్తి ముక్తీయర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన ది పొద్దుటూరు స్వర్ణకార సంఘం అధ్యక్షులు ఉప్పలూరు ఇలియాస్ మాట్లాడుతూ కడప జిల్లాలోనే స్టేట్ చైర్మన్ పదవి వివరించిన మొదటి వ్యక్తి కాబట్టి వారికి ఎంతైనా గౌరవించుకోవడం తమ బాధ్యత అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ది పొద్దుటూరు స్వర్ణకారుల సంఘం సెక్రెటరీ భోగా బాల వీరయ్య, సెక్రెటరీ టి మౌలాలి, గౌరవ అధ్యక్షులు ఎన్.ఎస్ మున్నా, అమీర్, కెఎంహెచ్ అధినేత మహబూబ్ హుస్సేన్, మరియు సంఘ సభ్యులు అనేకమంది స్వర్ణకారులు పాల్గొన్నారు.

## అత్యవసర పరిస్థితుల్లో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి

### – ప్రభుత్వ విప్ , విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు





**విజయవాడ , ప్రజాజ్యోతి న్యూస్:**ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న గొప్ప వరమని ప్రభుత్వ విప్ , విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర రావు అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం కార్యాలయం నందు ఎమ్మెల్యే బోండా ఉమా ఆధ్వర్యంలో బాధితులకు సుమారు 3 లక్షల రూపాయల విలువగల సి. ఎం.ఆర్.ఎఫ్ చెక్కును ఆంధ్ర ప్రదేశ్ నాగవంశం సంక్షేమ , అభివృద్ధి కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు అందజేశారు. ఈ సందర్భంగా బోండా ఉమా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి బడుగు , బలహీన వర్గాల ప్రజలకు ఎంతగానో అత్యవసర పరిస్థితుల్లో ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. తీవ్రమైన అనారోగ్యం , ప్రమాదాలు ,వంటి సమయాల్లో చికిత్స చేసుకోలేని వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించడమే ముఖ్య మంత్రి సహాయ నిధి లక్ష్యమని తెలిపారు. ఈ నిధి ద్వారా వేలాది కుటుంబాలకు వైద్య చికిత్స ఖర్చుల కోసం ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు.


## కదిరి రైల్వే స్టేషన్లో పనులను పరిశీలించిన డిఆర్ఎం చంద్రశేఖర్ గుప్తా



**గుంతకల్లు ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర శేఖర్ గుప్త బుధవారం సంబంధిత శాఖాధి కారులతో కలిసి కదిరి రైల్వే స్టేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా స్టేషన్లో కొనసాగుతున్న పునర్వికాస పనులను సమీక్షించి, వివిధ పనుల పురోగతిని అంచనా వేశారు. నిర్ణీత గడువును కచ్చితంగా పాటిస్తూ, నాణ్యత ప్రమాణాలను ఏమాత్రం తగ్గిం చకుండా పనులను సమయా నికి పూర్తి చేయాలని అధికారు లను ఆయన ఆదేశించారు.

## ఐపీడీ కాలనీలో గంజాయి రవాణా --విక్రయాలపై పోలీసుల దాడి





**గుంటూరు ఫిబ్రవరి18 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** : జిల్లాలో మాదక ద్రవ్యాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు కొనసాగుతున్నాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్, సిఐ సెల్ సిబ్బంది మరియు లాలాపేట పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా బుధవారం లాలాపేట పరిధిలోని ఐపీడీ కాలనీలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు.విశ్వసనీయ సమాచారం ఆధారంగా అక్కల వీర్లంకమ్మ నివాసాన్ని తనిఖీ చేయగా, ఇంటి బెడ్రూమ్లో సుమారు 120 గ్రాముల గంజాయి నిల్వ ఉంచినట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ప్రాథమిక విచారణలో, ఆమె మేనల్లుడు గుండి సాంబిరెడ్డి అనే వ్యక్తి అరకు ప్రాంతం నుండి గంజాయి తెప్పించి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేసి విక్రయిస్తుండేవాడని తెలిసింది. పోలీసుల రాకను గమనించిన అతను పరారైనట్లు అధికారులు పేర్కొన్నారు.ఈ ఘటనపై లాలాపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు సాగిస్తున్నామన్నారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని పోలీసులు తెలిపారు.మాదక ద్రవ్యాల విక్రయాలు, వినియోగంపై ఎవరైనా సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేయాలని జిల్లా పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఎస్డిపిఐ జాతీయ అధ్యక్షుడు ఎంకే ఫైజి కు బెయిల్ మంజూరు



**హోళగుంద,ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – ఎస్డిపిఐ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఎం కే ఫైజీ బెయిల్ పై విడుదలైన సందర్భంగా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్డిపిఐ నాయకులు మాట్లాడుతూ ఎస్డిపిఐజాతీయ అధ్యక్షుడు ఎం కే ఫైజీ పై నమోదు చేసిన కేసు రాజకీయ ప్రేరితమైందని మొదటి నుంచే స్పష్టం చేసిందన్నారు. కోర్టు బెయిల్ మంజూరు చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఆలూరు అసెంబ్లీ అధ్యక్షుడు హమీద్,ఉపాధ్యక్షులు సలాం, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్. కార్యదర్శి హఫీజ్ ,కోశాధికారి అల్లబకాశ్,కార్యవర్గ సభ్యులు మరియు బ్రాంచ్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బంధువులు లేని మృతదేహానికి దైవ సేవగా అంత్యక్రియలు చేసిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు లో కొత్త మార్కెట్ ఇస్కాన్ టెంపుల్ దగ్గర బిక్షయాటన చేస్తు గుర్తు తెలియని వ్యక్తి మరణించగ అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు లేకపోవడం తో స్థానికులు ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఈరోజు హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మన్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహన్,వైస్ ప్రెసిడెంట్ మునీంద్ర, నరేంద్ర, గంగాధర్.కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్, ప్రసన్న కుమార్. మరియు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు... మా శ్రీ అమ్మ శరణాలయం లోని వృద్ధులకు సహాయం చేయదలచినా, ఎవరైనా దాతలు ఉంటే కింది నంబర్లను సంప్రదించ వలసిందిగా కోరుచున్నాము.82972 53484,9182244150.

## రబీకి యూరియా సమృద్ధిగా -- రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**బాపట్ల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** : బాపట్ల జిల్లాలో రబీ సాగుకు అవసరమైన యూరియా సమృద్ధిగా నిల్వలో ఉందని, రైతులు ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సాగు కార్యక్రమాలను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ తెలిపారు. ఎరువుల కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ఆయన స్పష్టం చేశారు.జిల్లాలో రాబోయే 21 రోజుల అవసరాలకు గాను మొత్తం 7,382 మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధంగా ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో 1,345 మెట్రిక్ టన్నులు, రైతు సేవా కేంద్రాల్లో 705 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సంఘాల్లో 136 మెట్రిక్ టన్నులు నిల్వ ఉన్నాయి. అదనంగా ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల వద్ద 2,245 మెట్రిక్ టన్నులు, మార్క్ఫెడ్ గోదాముల్లో 2,718 మెట్రిక్ టన్నులు, టోకు వ్యాపారుల వద్ద 204 మెట్రిక్ టన్నులు, కంపెనీ గోదాముల్లో 29 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.ప్రస్తుతం 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50గా నిర్ణయించబడిందని, ఈ ధరకు మించి విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఎరువుల పంపిణీపై వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని చెప్పారు.రైతులు అవసరమైన ఎరువులను సమీప సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు లేదా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. ఎక్కడైనా అధిక ధరకు విక్రయం జరిగినట్లయితే వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కోరారు.

## ఫారెస్ట్ కార్యాలయంలో ఘనంగా పార్వేట ఉత్సవాలు.





**రుద్రవరం ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి న్యూస్** : రుద్రవరం మండల కేంద్రంలోని ఫారెస్ట్ కార్యాలయంలో బుధవారం అహోబిల లక్ష్మీ నరసింహ స్వామి పారవేట ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. జిల్లా అటవీశాఖ అధికారి అనురాగ్ మీనా, సబ్ డి ఎఫ్ ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి, ఇతర అటవీ సిబ్బంది ఫారెస్ట్ కార్యాలయంలో ఆనవాయితీ ప్రకారము తెలుపుపై కొలువైన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులకు ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ కార్యాలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవాల హాజరైన భక్తులకు భో జన వసతి కల్పించారు. ఉత్సవాలలో పలువురు గ్రామ పెద్దలు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణ గ్రామ సర్వేకు వస్తున్న సచివాలయ సిబ్బందికి ప్రజలు సహకరించండి

### – ఎంపీడీఓ సుబ్బారెడ్డి



**దువ్వూరు, ఫిబ్రవరి 18 ( ప్రజా జ్యోతి )** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే దువ్వూరు మండల ప్రజలందరూ స్వర్ణ గ్రామ సర్వేకు వస్తున్న సచివాలయ సిబ్బందికి ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ సుబ్బారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే... సచివాలయ సిబ్బంది (స్వర్ణ గ్రామ) సర్వే కొరకు మీ ఇంటి దగ్గరకు వచినప్పుడు సిబ్బంది అడిగిన అన్నిరకాల డాకుమెంటేషన్ లు(ఆధారాలు) ఇచ్చి సిబ్బంది కి సహకరించి నాణ్యమైన సర్వే చేయించుకుంటే రాబోయే రోజులలో సంక్షేమ పథకాలు కుటుబానికి అందుబాటులో కి వస్తాయని,కాబట్టి అందరూ కుటుంబ యజమానులు సహకరించమని కోరడమైనది.

స్వచ్ఛ రథం ...అన్ని గ్రామాలకు షెడ్యూల్ ప్రకారం వస్తుంది. ప్రజలు అందరూ ప్లాస్టిక్ వ్యర్థాలు ఇచ్చి వారు కోరిన సరుకులు తీసుకుని పరిసరాలను శుభ్రంగా వుంచడంలో సహకరించమని కోరడమైనది. అందువల్ల రోగాలు రాకుండా నివారించిన వారము అవుతామని కోరడమైనది.

ఇంటి పన్నులు చెల్లింపు ...అందరూ ప్రజలు ఇంటి పన్నులు ఆన్ లైన్ ద్వారా చెల్లించి రసీదులు పొందవలసిందిగా కోరడమైనది. తద్వారా గ్రామ పంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలు కు ఉపయోగపడుతుంది అని తెలియజేశారు.

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం -- 89 యూనిట్ల రక్త సేకరణ




**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరులోని కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మరియు కడప రెడ్క్రాస్ సొసైటీ సహకారంతో బుధవారం రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ స్వచ్ఛంద సేవకులు ఉత్సాహంగా పాల్గొని మొత్తం 89 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. సేకరించిన ప్రతి యూనిట్ రక్తం కనీసం ముగ్గురి ప్రాణాలను రక్షించగలదు. అందువల్ల ఈ శిబిరం ద్వారా సుమారు 267 మంది ప్రాణాలు రక్షించబడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమానికి కాలేజ్ అసోసియేట్ డీన్ డా. చి. శ్రీనివాస ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల సేవాభావాన్ని ప్రశంసించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఇందిర శిబిరాన్ని సమన్వయం చేసి విజయవంతం చేశారు. డా. జాన్, డా. వంశీ మరియు కలాశాల కి చెందిన బోధన, బోధనేతర సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహకారం అందించారు.ఈ రక్తదాన శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవా భావం, సామాజిక బాధ్యత పెంపొందించబడింది. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎన్ఎస్ఎస్ యూనిట్ సంకల్పించింది.

# బిజెపి యువ మోర్చాను మరింత బలోపేతం చేయాలి.

జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.ఫిబ్రవరి 18.** జిల్లా స్థాయిలో బిజెపి యువ మోర్చాను మరింత బలోపేతం చేయాలనిజిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణ జిల్లా బిజెపి నాయకులకు సూచించారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం పాలకొల్లు వచ్చిన పత్స గోపాలకృష్ణ బిజెపి పట్టణ అధ్యక్షులు కొల్లి కొండ ప్రసాద్ నివాసంలో పట్టణ బిజెపి నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లాలో పార్టీ బలోపేతం, మండల వారిగా యువ మోర్చా కార్యకలాపాల విస్తరణ, రాబోయే కార్యక్రమాల రూపకల్పన తదితర అంశాలపై ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో పట్టణ యువ మోర్చా అధ్యక్షుడు గా పులఖండం కీర్తి చంద్,ప్రధాన కార్యదర్శులుగా రౌతు దుర్గ సాయికుమార్, పరటాల సతీష్ లను నియమించారు. అనంతరం జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పత్స గోపాలకృష్ణను నాయకులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా, మండల నాయకులు ఉన్నమట్ల కబర్ధి, అల్లూరి పద్మవర్మ, జక్కంపూడి కుమార్, చెరుకూరి శ్రీనివాస్, కొల్లి నరసింహమూర్తి,నాళం బాబీ, బోడ కనకరాజు,గవర పవన్ నాయుడు, వేరుకొండ దుర్గాప్రసాద్, బైల శ్రీధర్, కోరాడ సూరిబాబు,వెంపటపు సతీష్, మీసాల చక్రి తదితరులు పాల్గొన్నారు.

# బొత్సను విమర్శించే స్థాయి నీకు లేదు

- రాష్ట్ర రాజకీయంలో అత్యున్నత విలువలు కలిగిన నాయకుడు బొత్స
- బీసీ వర్గ ప్రజల కోసం అహర్నిశలు కృషి చేసిన ప్రజా నాయకుడు
- అటువంటి వ్యక్తిని వ్యక్తిగతంగా దూషించడం తగదు
- కిరాక్ ఆర్పి పై మండిపడ్డ జెడ్పీటీసీ లోలుగు కాంతారావు ,వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :మాజీ మంత్రి , వైఎస్సార్సీపీ శాసన సభ ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ను విమర్శించే స్థాయి కిరాక్ ఆర్పికి లేదని జెడ్పీటీసీ లోలుగు కాంతారావు,పొందూరు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షులు కొంచాడ రమణ మూర్తి , పార్టీ నాయకులు గండ్రేడు రమేష్ ,పొందూరు పట్టణ పార్టీ అధ్యక్షులు గాడు నాగరాజు ,వాళ్ళ సత్యన్నారాయణ , వండాన వెంకట రావు మండిపడ్డారు. ఈ మేరకు పొందూరు మండల కేంద్రంలో వైసీపీ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నత విలువలు కలిగిన బొత్స సత్యనారాయణను అన్ని రాజకీయ పార్టీలు గౌరవిస్తాయని ,అలాంటి ప్రజా నాయకుడిని కిరాక్ ఆర్పీ హేళన చేయడం తగదని అన్నారు. విమర్శించే ముందు తన స్థాయిని మరచి మాట్లాడకూడదని హితవు పలికారు. రాష్ట్ర రాజకీయాల్లో బీసీ లకు బొత్స తిరుగులేని నాయకుడు అని , బీసీ వర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకుడని కొనియాడారు. కూటమి నాయకుల చేతిలో కిరాయి ఆర్పీగా మారి మాట్లాడుతున్నావని , బొత్సకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని యెడల బీసీ వర్గాలు , ఉత్తరాంధ్ర ప్రజల ఆగ్రహానికి గురి అవుతావని హెచ్చరించారు.

# తంటికొండలో తెల్లవారుజామున అగ్నిప్రమాదం -- హోటల్ పూర్తిగా దగ్ధం



**గోకవరం ఫిబ్రవరి 18:: ప్రజా జ్యోతి రిపోర్టర్::** శ్రీహరిమణికంఠబి గోకవరం మండలం తంటికొండలోని కోనేరు గట్టు వద్ద ఉన్న ఓ హోటల్ బుధవారం తెల్లవారుజామున అగ్నిప్రమాదానికి గురైంది. ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో హోటల్‌లో ఉన్న టిఫిన్ తయారీ సామగ్రి, వంట పాత్రలు మరియు ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి.ఈ ఘటనతో హోటల్ యజమానికి భారీ ఆస్తి నష్టం వాటిల్లినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదం ఎలా జరిగిందన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు. తెల్లవారుజామున జరిగిన ఈ ఘటన స్థానికులను కలవరపరిచింది.అగ్నిప్రమాదానికి గల కారణాలపై విచారణ కొనసాగుతోంది

# సిబిఐటిలో విజయవంతమైన మెగా రక్తదాన శిబిరం



**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** బుధవారం ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ సిబిఐటి ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా రక్తదాన శిబిరం విజయవంతమైనదని 150 మంది విద్యార్థులు రక్తదానం చేశారని ఇది ఒక ఆదర్శనీయమైన సేవా కార్యక్రమం సిబిఐటి చైర్మన్ విజయ్ చంద్ర రెడ్డి ఆశీస్సులతో నిర్వహించడం విద్యార్థులలోని సామాజిక స్పృహను ప్రస్ఫుటం చేసిందని సిబిఐటి యాజమాన్యం డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ శ్రీనివాసులు రెడ్డి, ప్రిన్సిపల్ శృతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ నాగార్జున, అధ్యాపక బృందం విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారవంతమైన సామాజిక సేవ బాధ్యతను నేర్పించడం అభినందనీయమని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన మైదుకూరు సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి రాజేంద్ర ప్రసాద్, అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డి, ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ ఆనందబాబు, రోటరీ హాస్పిటల్ ప్రెసిడెంట్ ఎంవీఎన్ ప్రభు, సిబిఐటి డైరెక్టర్ ఆఫ్ అడ్మిన్ జి శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# అంకుచిత దీక్షతో అలుపెరుగని పోరాటం చేసి అలగనూరును సాధించిన ఎమ్మెల్యే పుట్టా!



**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** అసలు ఎవరూ పట్టించుకోని అలగనూరు రిజర్వాయర్ ను శోధించి వెలుగులోకి తెచ్చిన నేత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. సకాలంలో నీరందని రైతుల కోసం, వారి సంక్షేమం కోసం ఇరుకారు పంట కోసం ఏదైనా చేయాలన్న తపనే నేడు సాధ్యమైంది అంటున్న రైతులు.ఒక్క సంకల్పంతో ఐదు నియోజకవర్గాల రైతుల కళ్ళల్లో ఆనందం నింపడం ఆయన సొంతం అయిందని, పార్టీలు శాశ్వతం కాదు చేసిన పని శాశ్వతంగా నిలబడుతుంది అన్న ఆయన నినాదం నేడు అలగనూరు మోక్షానికి నిదర్శనం అని చెప్పవచ్చు.అసలే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రభుత్వాన్ని అనేకమార్లు ఒప్పించడం వెనక ఆయన కృషి ఎంతో ఉంది. నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పురుడుబోసిన అలగనూరు నేడు చంద్రబాబు హయాంలో మళ్లీ కలను సంతరించుకోనుంది. కడప కర్నూల్ రెండు జిల్లాల సాగు త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా అలగనూరు రిజర్వాయర్ ఉండనుంది. పుట్టా సుధాకర్ యాదవ్ కృషితో ప్రభుత్వం నుండి 36.26 కోట్ల రూపాయల మంజూరుకు అనుమతులు ఇచ్చింది. 1985లో ఎన్టీఆర్ 3.6 కోట్ల తో నిర్మిస్తే నేడు 36.26 కోట్లు తో మరోసారి ప్రాజెక్టు పునరుద్ధరణ జరగనుంది. అలగనరు రిజర్వాయర్ ద్వారా మూడు టీఎంసీల నీరు రాజోలు చేరుకుని అక్కడినుండి కేసి కెనాల్ కు సరఫరా అయ్యేది. వైసిపి హయాంలో రాజోలి ఆనకట్ట కోసం 15 వందల కోట్ల రూపాయల పనులు చేపడతామని ప్రారంభించి వదిలేశారు. కడప జిల్లా అభివృద్ధి పై సీఎం చంద్రబాబుతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, కలెక్టర్ అలగనూరు ప్రతిపాదనలు పంపారు. ఈ ప్రతిపాదనను సీఎం చంద్రబాబు ఆమోదించడంతో అలగనూరు కు మోక్షం లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఆళ్లగడ్డ, ప్రొద్దుటూరు, మైదుకూరు ,కమలాపురం, కడప నియోజకవర్గాల్లో 90 వేల ఎకరాలకు సాగు తాగునీరు అందనుంది.

# ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు వేగవంతం చేయాలి

**మార్చి 26న అంకురార్పణ, 27న ధ్వజారోహణం**

**ఏప్రిల్ 1న శ్రీ సీతారాముల కల్యాణం**

**టిటిడి జేఈవో శ్రీ వి. వీరబ్రహ్మం**





**ఫిబ్రవరి 18 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప జిల్లా స్టాఫ్ రిపోర్ :** ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 5వ తేదీ వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు మరియు బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 1న జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణం ఏర్పాట్లను వేగవంతం చేయాలని టిటిడి జెఈవో శ్రీ వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు చేపట్టిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పనులు, ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు, భవిష్యత్తులో చేపట్టాల్సిన పనులను పరిశీలించి, అన్ని విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జెఈవో అధికారులతో కలిసి శ్రీ కోదండ రామస్వామి వారి ఆలయం ముందు తాత్కాలికంగా ఏర్పాటు చేసిన వంటశాల, ముడి సరుకులు నిల్వ ఉంచే షెడ్లను పరిశీలించి, సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా భక్తులకు అన్నప్రదాలు పంపిణీ చేసేందుకు వీలుగా టేబులు, కుర్చీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆలయంలోను, యాగశాలలో మరమత్తు పనులు త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. టిటిడి స్థానిక ఆలయాల్లో ఏ విధంగా అయితే శ్రీవారి సేవకుల సేవలు వినియోగించుకుంటున్నారో అదేవిధంగా ఒంటిమిట్ట కోదండరామస్వామివారి ఆలయంలో వినియోగించుకోవాలని సూచించారు. ఆలయ ప్రాంగణం సమీపంలో ఫోటో ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాల వేదికను పరిశీలించారు. అనంతరం కళ్యాణ వేదిక వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. భక్తులకు తలంబ్రాలు, అన్నప్రసాదాలు అందించే 17 కౌంటర్లు, ప్రవేశ, నిష్క్రమణ గేట్లను పరిశీలించారు. కల్యాణ వేదిక ప్రాంగణంలోని వసతి సముదాయం వద్ద ఉన్న జల ప్రసాదమును వినియోగంలోకి తీసుకురావాలన్నారు. కల్యాణ వేదికకు నలువైపులా పచ్చదనానికి ప్రాముఖ్యత ఇచ్చేలా తీర్చిదిద్దాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు.ఆలయం నుండి కల్యాణ వేదిక వరకు రోడ్డు ఇరువైపుల మొక్కలు పెంచాలని సూచించారు. కళ్యాణ వేదిక వద్ద విఐపిలు బస చేసేందుకు అవసరమైన ఏర్పాట్లను ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలన్నారు. కల్యాణ వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసే తాత్కాలిక వంటశాల స్థలాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అటు తర్వాత జేఈవో అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, భక్తులకు సౌకర్యవంతంగా క్యూలైన్లు, వసతి షెల్టర్లు, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, తదితర ఇంజనీరింగ్ పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. రథం తిరిగే వీధులను, ముఖ్యంగా మాడ వీధుల్లో మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. భక్తులను ఆకట్టుకునేలా కటౌట్లు, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల విజయవంతానికి అన్ని విభాగాల సిబ్బందిని డిప్యూటేషన్ పై నియమించాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు, నిపుణులైన వైద్య సిబ్బంది, మందులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం ద్వారా నిరంతరాయంగా శ్రీరామనామం ప్రసారం చేయాలన్నారు. బ్రహ్మోత్సవాలకు ముందు 10 రోజులపాటు ప్రచార రథాల ద్వారా పరిసర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, బ్రహ్మోత్సవాల కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. స్వామివారి కల్యాణానికి పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు అన్నప్రసాదాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం కలిగించడానికి విరివిగా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేయడానికి అవసరమైన కౌంటర్లు సిద్ధం చేసుకోవాలన్నారు. టీటీడీ విజిలెన్స్ అధికారులు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుని భద్రత, పార్కింగ్ ఏర్పాట్లకు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. బ్రహ్మోత్సవాల వాహన సేవలను భక్తులు వీక్షించేందుకు వీలుగా ఎల్.ఈ.డి స్క్రీన్ లు ఏర్పాటు చేయాలని, హిందూధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు, కవి సమ్మేళనము ఏర్పాటు చేయాలన్నారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు హిందూ ధర్మ ప్రచార పరిషత్ భజన బృందాలచే ఆకట్టుకునేలా ప్రదర్శనలు ఉండాలని, అలాగే కల్యాణోత్సవం రోజున చక్కటి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఒంటిమిట్ట ఆలయ పునఃనిర్మాణానికి కృషి చేసిన శ్రీ వావికొలను సుబ్బారావు రచించిన కీర్తనలను ముద్రించి, పుస్తకాలను భక్తులకు పంపిణీ చేయాలన్నారు. టీటీడీ ప్రజా సంబంధాల విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఇ టి.వి.సత్యనారాయణ, ఎస్ఇలు మనోహర్, నరసింహమూర్తి, ఎస్ఇ (ఎలక్ట్రికల్) వెంకటేశ్వర్లు, సిపిఆర్ఓ డా. టి.రవి, సీఎంవో డా.కుసుమ కుమారి, ఆలయ డిప్యూటీ ఈవో ప్రశాంతి, అదనపు ఆరోగ్యశాఖ అధికారి డా. సునీల్, డిపిపి ప్రత్యేక అధికారి రఘునాథ్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బండ్ల పరుగు పోటీలు

- గెలుపొందిన వారికి బహుమతులు అందజేత





**నందవరం ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి ):** గురజాల గ్రామంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల భాగంగా ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి ఒంగోలు ఎద్దుల బండ్ల పరుగు పోటీలను నిర్వహించారు.ఈ పోటీలకు ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డి మొదటి బహుమతి రూ.50,016,రెండవ బహుమతి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మాధవరావు దేశాయ్,టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్, రైస్ మిల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్ నారాయణరెడ్డి దాతలు రెండవ బహుమతి రూ.40,016,జీనియస్ గ్లోబల్ విద్యాసంస్థల అధినేత గురుజాల జి గంగాధర్ రెడ్డి, గార్లదిన్నె శీలన్న నాలుగవ బహుమతి రూ. 20,016 దాత మూడవ బహుమతి రూ.30,016, బండకు ఇచ్చిన దాత రైస్ మిల్ సత్యనారాయణ శెట్టి రూ.10,016ప్రధానం చేశారు.వివిధ ప్రాంతాల నుంచి జతల ఎద్దులను పోటీకి రైతులు తీసుకొచ్చారు.నిర్ణయించిన దూరాన్ని తక్కువ సమయంలో చేరుకున్న ఎద్దులను విజేతగా ప్రకటించారు.ఈ క్రమంలో మొదటి బహుమతి గెలిచినా గద్వాల్ జిల్లా సంపత్ రెడ్డి కి రూ 50,016,మార్కెట్ యార్డు చైర్మన్ కురువ మల్లయ్య,సొసైటీ చైర్మన్ ధర్మపురం గోపాల్ లు అందజేశారు.రెండవ బహుమతి బయికాడి బోరెన్న 40,016, మూడవ బహుమతి నాగన్న కూతురు వరలక్ష్మి కి 30,016, నాలగవ బహుమతి ఎం గోపాలకృష్ణ 20,016, ఐదవ బహుమతి కంబలి బాషా లకు 10,016 లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు రాజేష్ రెడ్డి,నాయకులు శివారెడ్డి,రామకృష్ణారెడ్డి, వెంటరామరెడ్డి,చిన్న రాముడు,బ్రహ్మానందం రెడ్డి,గజేంద్ర రెడ్డి,డాక్టర్ ఈరన్న,మిట్టసోమాపురం వీరేష్,హాలహర్వి ప్రభుదాసు,ముగతి కొండారెడ్డి,రాగప్ప,సురేష్, యోసేపు,ఏర్రం నాయుడు,ఆటో రవి,కదుబూరి తదితరులు పాల్గొన్నారు.

# బిల్ గేట్స్ పర్యటనపై బొత్సా సత్యనారాయణ పిచ్చికుక్కలు అరిసినట్టు అరవడం సమంజసం కాదు

## రాష్ట్ర ప్రగతికి బిల్ గేట్స్ అందిస్తున్న తోడ్పాటుకు జగన్ ఓర్వలేక పోతున్నారు

### గత వైసిపి పాలనలో దుర్మార్గపు పాలన నడిచింది

### గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి ఫిబ్రవరి 18 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రగతికి బిల్ గేట్స్ అందిస్తున్న తోడ్పాటుకు చూసి ఓర్వలేకపోతున్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మరియు వైసీపీ నాయకులు మాజీ వైసిపి మంత్రులని గాజుల ఖాదర్ బాషా పేర్కొన్నారు.బుధవారం నాడు పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూబిల్ గేట్స్ పర్యటనపై బొత్సా సత్యనారాయణ మతిస్థిమితంతో మాట్లాడుతున్నారని ఆయన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని తీవ్రంగా గాజుల ఖాదర్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు బొత్స సత్యనారాయణ గారు మీ అధినేత ఇరువురు కచ్చ పూరీత రాజకీయాలు చేశారే తప్ప ఎప్పుడు ప్రేమ భావంతో రాజకీయాలు చేయలేదని చెప్పారు కూటమి ప్రభుత్వం పని చేస్తున్న తీరును బిల్ గేట్స్ ప్రశంసించారని డేటా లేక్ మరియు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌర సేవలను సులభ ధనం చేయడం గురించి ప్రశంసించిన బిల్ గేట్స్ ప్రభుత్వ పథకాలు పాలసీలు అమలుపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న తీరును పరిశీలించి బాగుందన్న బిల్ గేట్స్ గేట్స్ ఫౌండేషన్ సహకారంతో చిత్తూరు జిల్లాలో సంజీవని ప్రాజెక్టు అమలు జరిగిందని కుప్పంలో అమలు చేసిన సీజీవని ప్రాజెక్టు చాలా చక్కగా ఉందని ప్రశంసించిన బిల్గేట్స్ చంద్రబాబు నాయుడు గారు చేస్తున్న అభివృద్ధిని దూరదృష్టిని భావితరాలకు ఉపయోగపడే పనులు చేస్తుంటే దీనికి బిల్ గేట్స్ కూడా ప్రశంసిస్తుంటే ఇవి అన్ని ఊర్వలేక కడుపు మంటతో ఏదో వరకంగా బురద చల్లాలని ప్రయత్నాలు వైసీపీ నాయకులు చేస్తున్నారని తెలిపారు ఏపీ అభివృద్ధికి సహకరించేందుకు వచ్చిన అతిథిని దూషించడం బొత్స కుసబబు కాదని తెలిపారు సాక్షి దినపత్రికలో తప్పుడు సమాచారాలు తప్ప ఎప్పుడు కూడా నిజాయితీ పైన వార్తలు వచ్చిన దాఖలాలు లేవు అని తెలిపారుఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సాంబశివారెడ్డి కొండారెడ్డి శేఖర్ రెడ్డి రోషా వెంకటరమణారెడ్డి అబ్దుల్ రెహమాన్ ఆసిఫ్ ఫైరోస్ అజ్మత్ సగీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ,నవీన్లకు వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్న పాఠంశెట్టి సూర్యచంద్ర

-- గండేపల్లి మండల కూటమి నాయకులు

**కాకినాడ జిల్లా :ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)**

కాకినాడ జిల్లా గండేపల్లి మండలం తాళ్లూరు శ్రీ సాయి రైస్ ఇండస్ట్రీస్ ఆవరణలో గండేపల్లి మండలం తెలుగుదేశం,జనసేన నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కందుల చిట్టిబాబు,రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల మోహనరావు, జిల్లా టిడిపి కార్యాలయ కార్యదర్శి కోర్పు సాయి తేజ పుష్కర ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు,నాయకంపల్లి, మల్లేపల్లి,గండేపల్లి సొసైటీ చైర్మన్లు పాలకుర్తి ఆదినారాయణ,దిడ్డి చిన్న శ్రీను,కంటిపూడి సత్యనారాయణ, మురారి,ఉప్పలపాడు,తాళ్లూరు సర్పంచులు జాస్తి వసంత్,అడబాల రామాంజనేయులు,ఎస్ వీరబాబు,వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జనసేన నాయకులు సింగులూరి రామ్ దీప్,గండేపల్లి, తాళ్లూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, కొండ్రు అప్పలరాజు మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం 318 కోట్ల రూపాయలతో మా నాయకుడు జ్యోతుల నెహ్రూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకనే ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాఠంశెట్టి సూర్యచంద్ర అసత్య ఆరోపణలు చేస్తున్నారని సూర్యచంద్రపై ఫైరయ్యారు. మండలంలోని ప్రతి గ్రామం లోని జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను టిడిపి నాయకులు గ్రాంట్లుతో సహా వివరించారు .జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పాఠశాలకు మౌలిక వసతులు,పేద ఆడబిడ్డలకు



పెళ్ళికానుక రెండు కోట్ల రూపాయలు, 500 మందికి 80 లక్షల ఖర్చుపెట్టి మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇప్పించి దాదాపు 30 మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు రావడానికి కృషి చేశారని జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు,జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు ప్రజల్లో విపరీతమైన ప్రజా అభిమానం రావడంతో మొన్న జిల్లా టిడిపి అధ్యక్షుడిగా జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవం 20,000 మంది బైకులతో ర్యాలీగా రావడం,ఫిబ్రవరి 7, 8 ,9 తేదీల్లో ఇర్రిపాకలో జరిగిన శ్రీనివాస కళ్యాణం, సత్యదేవ కళ్యాణం, శివపార్వతుల కళ్యాణం లకు వేలాదిగా వచ్చి విజయవంతం చేయడం ఇవన్నీ చూసిన సూర్యచంద్ర డైవర్ట్ పాలిటిక్స్ చేస్తున్నాడని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో కురుకూరి చౌదరి,కంటిపూడి రామారావు, పాలచర్ల సత్యనారాయణ,పైన్నీ వెంకటేశ్వరరావు,బొండా శీను బాబు,ఎంపీటీసీ శివ గోవిందు, నక్కా వెంకటేష్,కట్టు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ నిధులతో నీటి సమస్యకు పరిష్కారం





**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 18 :** మండలం వెంకటాయపాలెం పంచాయతీ పరిధిలోని కూళ్ళపాడు గ్రామంలో పంచాయతీ నిధులతో హ్యాండ్ బోర్ తవ్వింపు చేపట్టారు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు తీసుకున్నారు.సర్పంచ్ సోందె ముత్తమ్మ, ఎంపిటిసి మడకం నాగరాణి పూర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో హ్యాండ్ బోర్ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులకు తాగునీటి సమస్యకు ఉపశమనం లభించనుంది.జీఈ కార్యక్రమంలో యూత్ ప్రెసిడెంట్ సోందె పాపారావు, కరకగూడెం సర్పంచ్ నూపా వెంకన్న బాబు, మండల పబ్లిసిటీ ప్రెసిడెంట్ కొక్కిరేని వీర్రాజు, యూత్ లీడర్ మడెం ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూనవరం ఆర్టీసీ బస్టాండ్‌పై డిఎం సుచరిత ఆకస్మిక తనిఖీ





**ప్రజాజ్యోతి కూనవరం పిబ్రవరి 18 :** గోకవరం బస్ డిపో డి ఎం సుచరిత మంగళవారం ఆకస్మికంగా కూనవరం ఆర్టీసీ బస్టాండ్‌కు విచ్చేశారు. బస్టాండ్‌లోని పరిస్థితులను ఆమె స్వయంగా పరిశీలించి, అక్కడి సిబ్బందిని పలు అంశాలపై ఆరా తీశారు. బాత్రూములు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా, లైట్లు వెలుగుతున్నాయా, ఫ్యాన్లు తిరుగుతున్నాయా, నీటి మోటార్ పనిచేస్తుందా వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా అక్కడున్న గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలను విన్నారు. కూనవరం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు ఎదురవుతున్న ఇబ్బందులను గ్రామస్తులు వివరించారు. ముఖ్యంగా ఉదయం ఐదు గంటలకు ఒక ఎక్స్ట్రా బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే కూనవరం పరిధిలోని నాలుగు మండలాలకు కలిపి కనీసం రెండు బస్సులు నడపాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్టాండ్ చుట్టూ ప్రహరీ నిర్మించాలని అభ్యర్థించారు.గ్రామస్తుల వినతులపై డి ఎం సుచరిత సానుకూలంగా స్పందించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ ఆకస్మిక తనిఖీతో బస్టాండ్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. గ్రామస్తులు డి ఎం స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు





**కూనవరం ప్రజాజ్యోతి పిబ్రవరి 18 :**మండలంలో ఎస్ఐ బి రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సైబర్ క్రైమ్, గంజాయి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ బి రామకృష్ణ మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్, లింకులు, ఓటీపీలు వంటి వాటిపై జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అలాగే గంజాయి వంటి మాదక ద్రవ్యాల వినియోగం ఆరోగ్యానికి, సమాజానికి హానికరమని వివరించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పర్యవేక్షణ పెంచాలని సూచించారు. ప్రజలు పోలీసుల సూచనలను ఆచరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో స్థానిక గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# టి.డి.పి నాయకుడు భీమవరపు గంగులు భూ కబ్జాకు పాల్పడినట్లు వెలువడిన కథనంలో వాస్తవం లేదు.

భూ హక్కు దారులు ప్రజా జ్యోతి పత్రికకు ఇచ్చిన స్టేట్మెంట్.



**అనంతగిరి మండలం. ఫిబ్రవరి 18. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్. :** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. పెద్ద బిడ్డ గ్రామ పంచాయతీ పరిధి చిట్టం వలస గ్రామానికి చెందిన కొట్యాడ సత్యం. దేవుడు.దేవుడమ్మ రాములమ్మ అనే కుటుంబీకులకు సంబంధించిన సుమారు తొమ్మిది ఎకరాల 38. సెంట్లు భూమి చిట్టం వలస గ్రామ పరిధిలో యున్నది. కుటుంబ అవసరాల నిమిత్తం భూమిని విక్రయించేందుకు కుటుంబీకులు సిద్ధపడి ఉన్న తరుణంలో అదే గ్రామానికి చెందిన ఒక వ్యక్తి భూమి కొనుగోలుకు ముందుకు రాగా ఎకరా భూమి లక్ష 30. వేల రూపాయలకు విక్రయం ఇంచడం జరుగుతుందని ప్రస్తుత భూ యజమాని అయిన సత్యం చెప్పడం జరిగింది.

భూ యజమాని చెప్పిన ఒప్పందానికి అంగీకరించిన వ్యక్తి అడ్వాన్సుగా 50.వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ విధంగా మొత్తం 1,30,000 వేల రూపాయలు ఇచ్చారని సంవత్సరం కాలం గడిచిందని మొత్తం భూమిని కొనుగోలు చేయలేను ఎకరా భూమిని కొనుగోలు చేయగలను లేకుంటే నా డబ్బులు తిరిగి ఇవ్వాలని సదరు వ్యక్తి కోరగా కొంతకాలం ఆగితే తిరిగి నీ డబ్బులు ఇవ్వడం జరుగుతుందని సత్యం బుధవారం నాడు మండల కేంద్రమైన అనంతగిరిలో ప్రజా జ్యోతి దినపత్రికకు తెలుపుతూ ఈ భూ వ్యవహారంలో అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ నాయకుడు భీమవరపుగంగులుహస్తం ఉందని. భూ కబ్జాకు పాల్పడ్డాడని కొంతమంది వ్యక్తులు పత్రికా ప్రకటన చేసి ఉన్నారని.ఇది వాస్తము కాదని భూ హక్కుదారులు తీవ్రంగా ఖండించారు మాభూమి మా వద్దే ఉందని ఇతరులు ఎవరికి అమ్మలేదని వారు స్పష్టం చేశారు.

# పట్టిసీమ వీరేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రముఖ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ దంపతులు




**పోలవరం ప్రతినిధి ఫిబ్రవరి.. 18.( ప్రజాజ్యోతి) :** ప్రముఖ సినీ డ్యాన్స్ కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్ దంపతులు బుధవారం ఏలూరు జిల్లా పోలవరం మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పట్టిసీమను సందర్శించారు. గోదావరి నది మధ్యలో వెలసిన శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీరేశ్వర స్వామి వారిని వారు దర్శించుకున్నారు.ఆలయానికి చేరుకున్న శేఖర్ మాస్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో స్వాగతం లభించింది. అనంతరం వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టిసీమ ఆలయ విశిష్టత, అక్కడి ఆధ్యాత్మిక వాతావరణం గురించి తెలుసుకుని స్వామివారిని దర్శించుకోవడానికి వచ్చినట్లు తెలిపారు.

**వేదాశీర్వచనం:** దర్శనం అనంతరం ఆలయ అర్చకులు శేఖర్ మాస్టర్ దంపతులకు వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించి, స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు.?ఈ కార్యక్రమంలో శేఖర్ మాస్టర్ వెంట ఫెర్రీ కాంట్రాక్టర్ మణికంఠ సతీష్, అయ్యప్ప, లోవిశెట్టి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ జిల్లా

# దొంగతనాల నివారణకు కాకినాడ జిల్లా పోలీసులు నివారణ చర్యలు



**ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్ బిఎస్ వి ప్రసాద్ :** శ్రీ కాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ గారి ఉత్తర్వుల మేరకు పెద్దాపురం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ శ్రీ డి శ్రీహరి రాజు మరియు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ బి సూర్య అప్పారావు గారి ఆదేశాల మేరకు అన్నవరం జి హరిబాబు పోలీసులు బస్టాండ్లలో మరియు బస్సులలో మరియు ఆటోలలో ప్రయాణించే ప్రయాణికుల వద్ద నుండి జరుగు దొంగతనాలకు నివారణ చర్యలలో భాగంగా దొంగతనాలు జరగకుండా తీసుకునే జాగ్రత్తలను వాయిస్ ద్వారా మైక్ సిస్టం పెట్టి నిరంతరం అన్నవరం కత్తిపూడి బస్టాండ్ ల లో ఆ వాయిస్ ప్రయాణికులు చేరేలా చేశారు సదరు నివారణ చర్యలు చేపట్టినందుకు ప్రయాణికులు అన్నవరం పోలీసులు పట్ల హర్షం వ్యక్తం చేశారు

# జి ఓ నెంబర్ 36 వెంటనే విడుదల చేయాలి. సహకార సంఘాలు డిమాండ్



**కాట్రేనికోన,ఫిబ్రవరి 18 ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం లో సహకార సంఘ ఉద్యోగుల నిరవధిక సమ్మె జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఆవరణలో మూడవరోజు కొనసాగింది. ఈ సందర్భంగా సహకార సంఘ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు మాట్లాడుతూ జి ఓ నంబర్ 36 ను వెంటనే అమలు చేయాలని,సహకార సంఘాల్లో పని చేసే ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులు గా గుర్తించి గ్రాట్యూటరి చట్టాన్ని అమలు చేయాలని,సహకార సంఘ ఉద్యోగుల పదవి విరమణ వయస్సు 62సంవత్సరాలకు పెంచాలని,2019 సంవత్సరం తరువాత సహకార ఉద్యోగులు గా విధులలో చేరిన వారిని వెంటనే రెగ్యులర్ చేయాలని,5 ఐదు లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమాను కల్పించాలని,ఉద్యోగి సర్వీస్ లో మరణిస్తే 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి ఆ కుటుంబానికి భరోసా కల్పించాలని, పి ఏ సి ఎస్ ల ద్వారా కాకుండా డిసిసిబి ద్వారా రైతులకు రుణాలు ఇస్తున్నారని, దానివల్ల పిఎసిఎస్ లు నిర్వీర్యం అయిపోతున్నాయని ఆ విధానాన్ని మార్చాలని, పిఎసిఎస్ లలో కంప్యూటర్ ఆపరేటర్ గా చేస్తున్న వారిని సీనియార్టీ ప్రకారం సీఈఓ లుగా పదోన్నతి కల్పించాలని పలు డిమాండ్లతో నిరసన చేపట్టినట్లు అయన తెలిపారు.ఈ కార్యక్రమం లో గుత్తుల శ్రీనివాస్, అప్పారి ప్రేమేశ్వరరావు, కోటిపల్లి ప్రసాద్,విత్తనాల శంకర్,కె.సీతారామారావు, వై. గంగాధరం,ఓలేటి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె గంగమ్మ జాతరలో హలాల్ నిషేధం




**చింతకొమ్మ దిన్నె 18 ఫిబ్రవరి 2026 :** చింతకొమ్మదిన్నె గంగమ్మ జాతరలో హలాల్ నిషేధందేవాదాయ శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకడప జిల్లా చింతకుంట మండలం కొత్తపేట గ్రామంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ గంగమ్మ దేవత ఆలయంలో 2026 సంవత్సరానికి నిర్వహిస్తున్న గంగమ్మ జాతర సందర్భంగా హలాల్ పద్ధతిని నిషేధిస్తూ అధికారులు హెచ్చరిక నామఫలకాలను ఏర్పాటు చేశారు.ఆంధ్రప్రదేశ్ ఎండోమెంట్ దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం--1987 / సెక్షన్ 30 ప్రకారం, అమ్మవారికి సమర్పించే బలులు సంప్రదాయ పద్ధతిలోనే నిర్వహించాలని స్పష్టంగా పేర్కొన్నారు ఈ మేరకు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆలయ ఈవో కృష్ణ నాయక్ మాట్లాడుతూ,"భక్తులు శాస్త్రోక్త సంప్రదాయాలకు అనుగుణంగా మాత్రమే బలి నివేదన చేయాలి. హలాల్ వంటి ఇతర విధానాలకు ఇక్కడ అనుమతి లేదు" అని తెలిపారు.జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలిపీఠం వద్ద పోలీసు అధికారులతో ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేసినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.

# తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**హోళగుంద, ఫిబ్రవరి 18, ప్రజా జ్యోతి న్యూస్** – హోళగుంద మండల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆదోని డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ కుమార్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను, వాటి పురోగతిని తహసిల్దార్ నిజాముద్దీన్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికల వచ్చిన ప్రతి అర్జీని సునీశితంగా పరిశీలించి, విచారణ చేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

# చేనేత ,ఖాదీ కార్మికుల జీవనోపాధికి బలమైన బాట

– సెర్ప్ డి.ఆర్.డి. ఏ ఆధ్వర్యంలో బేస్ లైన్ సర్వే
– జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రధాన లక్ష్యం
– ఖాదీ కార్మిక కుటుంబాలను పరిశీలించిన పి.డి కిరణ్ కుమార్
– క్లస్టర్ ఏర్పాటు చేసి జీవన ప్రమాణాలు పెంపొందించేలా శిక్షణా తరగతులు ఏర్పాటు చేస్తాం
– ఆసక్తి గల ఇతర వృత్తుల వారికి శిక్షణ అందించడం జరుగుతుంది
– పి.డి కిరణ్ కుమార్







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** చేనేత ఖాదీ కార్మికుల జీవన ఉపాధులను మెరుగుపరిచేలా సెర్ప్ డి.ఆర్.డి. ఏ తరపున పొందూరు మండల కేంద్రంలో వి.ఓ. ఏ లు,సీసీ లతో బేస్ లైన్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో పి.డి కిరణ్ కుమార్ సమావేశం నిర్వహించారు. అనంతరం చేనేత వాడలో పర్యటించి కార్మిక కుటుంబాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రఖ్యాత గాంచిన పొందూరు ఖాదీ వస్త్రాలు మరింత అభివృద్ధిని సాధించేందుకు ఆధునిక పరిజ్ఞానం అవసరమని అందుకు తగినవిధంగా చేనేత కార్మికులకు శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. ఖాదీ కార్మికుల జీవన ప్రమాణాలను పెరుగుపరిచేందుకు ఈ శిక్షణా తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సర్వే ఆధారంగా త్వరలోనే క్లస్టర్ ఏర్పాటు చేసి శిక్షణ అందించడం జరుగుతుందని ,ఆసక్తి గల ఇతర చేతి వృత్తులు వారు కూడా ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.పి.ఎం లక్ష్మీ ,ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం సెక్రటరీ దండా వెంకట రమణ,ఏ.పి.ఎం 2 గురుగుబెల్లి శ్యామల రావు , ఎస్.ఎఫ్ స్టాఫ్ ,డి.టి జయ శంకర్ పాల్గొన్నారు.

# కుండలేశ్వరుని హుండీలు లెక్కింపు



**కాట్రేనికోన, ప్రజాజ్యోతి :** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం కుండలేశ్వరం గ్రామంలో వేంచేసి వున్న శ్రీ కుండలేశ్వర స్వామి వారి దేవస్థానం నందు హుండీలను బుధవారం లెక్కించారు. 13/02/2026నుండి 18/02/2026 వరకు భక్తులు సమర్పించిన కానుకలు బుధవారం తనిఖీదారు జంపా రామలింగేశ్వర రావు, కార్యనిర్వాహనధికారి కుమార్ శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం అమలాపురం వార్ల పర్యవేక్షణలో, గ్రామ పెద్దలు సమక్షంలో లెక్కించగా దేవాలయంలో మూడు హుండీల ద్వారా వచ్చిన ఆదాయం194189 ( ఒక లక్ష తొంబై నాలుగు వేల నూట ఎనభై తొమ్మిది)/-రూపాయలు వచ్చినట్లు ఈవో సూర్య కనకదుర్గ వివరించారు.

# విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా ఏఐ ఎగ్జిబిషన్,

## శ్రీకాళహస్తి ఎంజీఎం స్కూల్‌లో రోబోల ప్రదర్శన ఆకట్టుకుంది,






ఎంజీఎం స్కూల్ లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డీవైఈవో శ్రీ మహేశ్వర్, శ్రీకాళహస్తి ఎంఈఓ శ్రీ బాలయ్య హాజరై రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.విద్యార్థులు రూపొందించిన రోబోలు, ఏఐ ఆధారిత నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తక్కువ సమయంలో ఎక్కువ పనిని పూర్తి చేయడం, ప్రమాదకర పరిస్థితుల్లో మానవ జోక్యాన్ని తగ్గించడం వంటి అంశాల్లో ఏఐ ప్రాధాన్యతను వివరించారు. ముఖ్యంగా రక్షణ రంగంలో రోబోల వినియోగం ద్వారా సైనికుల ప్రాణనష్టం తగ్గే అవకాశముందని పేర్కొన్నారు.ఎంజీఎం గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డా. గుడ్లూరు మయూర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ వైద్య, విద్యా, రక్షణ రంగాల్లో ఏఐ భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మానవ మేధస్సుతో చేసే పనులతో పాటు శ్రమాత్మక పనులను కూడా సులభతరం చేసే సామర్థ్యం ఏఐకు ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో డా. గుడ్లూరు మయూర్, డీవైఈవో శ్రీ మహేశ్వర్, ఎంఈఓ శ్రీ బాలయ్య, హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి


## -- విద్యార్థినులకు పోలీసుల సూచన



**బాపట్ల ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం మాదకద్రవ్యాలు మరియు సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా బాపట్ల ఇన్‌చార్జ్ డిఎస్పీ పి. జగదీష్ నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నేటి యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదకద్రవ్యాల వాడకం విద్యార్థుల మేధోశక్తిని తగ్గించి ఉన్నత లక్ష్యాలకు దూరం చేస్తుందని హెచ్చరించారు. పొరపాటున కూడా డ్రగ్స్ జోలికి వెళ్లకూడదని సూచించారు.జిల్లా ఈగల్ సెల్ సిబ్బంది కూడా పాల్గొని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా మాదకద్రవ్యాలు విక్రయిస్తున్నా లేదా వాడుతున్నా 1972 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఐ. హరిత, ఈగల్ టీం సభ్యులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# డీకేటీ భూములపై దందా?,

## 7 రోజుల్లో విచారణ ప్రారంభించాలి -- లేనిపక్షంలో కలెక్టరేట్ ముట్టడి, సర్వే నెం.444 వ్యవహారంపై సిపిఐ అల్టిమేటం,



తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం వికృతమాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెం. 444లో ఉన్న ప్రభుత్వ/డీకేటీ భూములపై జరుగుతున్న పరిణామాలు తీవ్ర అనుమానాలకు తావిస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆరోపించింది. ఈ వ్యవహారంపై తక్షణ సమగ్ర విచారణ చేపట్టి ప్రజలకు నివేదిక విడుదల చేయాలని డిమాండ్ చేసింది.వికృతమాల పంచాయతీ పరిధిలో జరుగుతున్న వెంచర్లపై రెవెన్యూ అధికారులకు సిపిఐ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. 22-ఏ జాబితాలో మార్పులు, అనుమానాస్పద రిజిస్ట్రేషన్లు, చెరువు కట్ట ప్రాంతంలో భూసమతలీకరణ వంటి చర్యలు చట్టబద్ధమా? లేక ప్రభుత్వ భూములపై అక్రమ దాడా? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాలని కోరారు.అసైనడ్ ల్యాండ్స్ (ప్రోహిబిషన్ అఫ్ ట్రాన్స్ఫర్స్ ) యాక్ట్ , 1977 ప్రకారం డీకేటీ భూముల బదిలీలు చెల్లవని, రిజిస్ట్రేషన్ యాక్ట్ , 1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం ప్రభుత్వ భూముల రిజిస్ట్రేషన్ నిషేధితమని సిపిఐ నేతలు గుర్తుచేశారు. చట్టాల్ని పక్కనబెట్టి అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.7 రోజుల్లోగా పూర్తి స్థాయి విచారణ ప్రారంభించకపోతే కలెక్టరేట్ ముట్టడి, గ్రామస్థాయి భారీ నిరసనలు, రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే ప్రజా ప్రయోజన వ్యాజ్యం ( పిఐఎల్) రూపంలో హై కోర్ట్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ను ఆశ్రయిస్తామని స్పష్టం చేశారు."ప్రభుత్వ భూములు కొందరి వ్యక్తిగత సొత్తు కావు. అవి ప్రజల ఆస్తి. పేదల హక్కులపై ఎవరైనా చేయి వేస్తే చట్టపరంగా, ప్రజా పోరాటంతో ఎదుర్కొంటాం" అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య హెచ్చరించారు.గ్రామ ప్రజలు భయపడవద్దని, తమ వద్ద ఉన్న సమాచారం అధికారులకు లేదా పార్టీకి అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు వైయస్ మనీ, సర్దార్ శివకుమార్, చారులత, జనార్ధన్, మురళి తదితరులు పాల్గొన్నారు.